వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
ఆదివారం 6, అక్టోబర్ 2024
16 పేజీలు

## ఎకో సెన్సిటివ్ జోన్ పరిధిని గుర్తించండి



16లో.. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

# రోహిణిలో తనిఖీలు చేపట్టారు



ఫైల్‌ఫొటో



**వరుస కథనాలపై ఎట్టకేలకు స్పందించిన అధికారులు**

**2017 అక్టోబర్ 16న అనుకోకుండా అగ్నిప్రమాదం జరిగింది**

**ఆసుపత్రిలో ప్రమాదం జరిగితే బయటపడటం కష్టం**

వరంగల్ బ్యూరో, ప్రభాతవార్త: రోహిణి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌పై గత 2రోజులుగా వార్తలో వస్తున్న వరుస కథనాలపై ఎట్టకేలకు అధికారులు స్పందించారు. శనివారం రోహిణి హాస్పిటల్‌లో డాక్టర్ శ్రీకృష్ణరావు ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టినట్టు హన్మకొండ డియంఅండ్‌హెచ్‌వో డాక్టర్ లలితాదేవి తెలిపారు. వివరాల్లోకెళితే నవంబర్ 1991లో ఇప్పటి హన్మకొండ జిల్లా (పాత వరంగల్ జిల్లా) కేంద్రంగా రోహిణి మెడికేర్ పేరుతో ఆసుపత్రి ప్రారంభం కాగా అప్పట్లో మెయిన్ రోడ్ దిశగా ఒక బంగళా నిర్మాణం చేపట్టారు. అందులోనే ఆసుపత్రి ప్రారంభం అయింది. ప్రారంభించిన కొద్దిరోజులకే మంచి ప్రజాదరణ వచ్చింది.

2లో..



దీంతో 2017 అక్టోబర్ 16న అనుకోకుండా అగ్నిప్రమాదం జరిగింది. అదృష్టవశాత్తు అప్పుడు ఏమి ప్రాణనష్టం జరగలేదని, తర్వాత చాలాకాలం ఆసుపత్రి మూసివేయటం జరిగింది. అనంతరం రోహిణి హాస్పిటల్ మేనేజ్‌మెంట్ పలుకుబడిని వారు కావడంతో మరల ఆసుపత్రిని తిరిగి ప్రారంభించారు. అప్పటికే పాత బిల్డింగ్‌కు ఆనుకొని రెండు బహుళ అంతస్తుల భవన నిర్మాణాలు యాజమాన్యం చేపట్టింది. దీంతో ఆసుపత్రి పున:ప్రారంభం తర్వాత కొంత కాలానికి కొత్త బిల్డింగ్‌లో ఆసుపత్రి కార్యక్రమాలు చేపట్టారు.

## జీఎం కార్యాలయం కేంద్రంగా దళారుల దందా?



**టెండర్లు వచ్చిన వారి నుండి భారీగా వసూళ్లు?**

**సింగరేణి అధికారుల రహస్య విచారణ..?**





భూపాలపల్లి, ప్రభాతవార్త: భూపాలపల్లి సింగరేణి జనరల్ మేనేజర్ కార్యాలయం కేంద్రంగా కొంత మంది దళారులు దందాను కొనసాగిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఏకంగా తమ దందాకు కేరాఫ్ అడ్రస్‌గా సింగరేణి జీఎం కార్యాలయంను ఎంచుకున్న దళారులు కార్యాలయంలో జరుగుతున్న విషయాలను ఎప్పటికప్పుడు తెలుసుకొని అక్రమ విధానాలకు తెరలేపారు.

2లో..

## రైలు బండి వస్తేనే వారొస్తారు..





8లో..

**అంతా మా ఇష్టం.. మేము వచ్చినప్పుడే ఆఫీస్**

**సాక్షాత్తు డియంహెచ్‌వోలో ఉదయం 11 అయినా ఖాళీ కుర్చీల దర్శనం**

**మంత్రి సూచనలు సైతం బేఖాతర్**

**కేవలం ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు మాత్రమే సకాలంలో వస్తున్నారు**

**సమయపాలన పాటించని పర్మినెంట్ ఉద్యోగులు**

మహబూబాబాద్, ప్రభాతవార్త: రైలుబండి వస్తేనే కలెక్టరేట్‌లోని డియంహెచ్‌వో అధికారులు వస్తారు.. వారు వచ్చినప్పుడే ఆఫీస్ కార్యక్రమాలు ప్రారంభం అవుతాయి. వారు వచ్చేంత వరకు ప్రజలు ఎదురుచూస్తునే ఉండాలి. ఇటీవల రాష్ట్ర మంత్రి సీతక్క మహబూబాబాద్‌కు వచ్చిన సందర్భంలో కలెక్టర్‌లో అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో సమయపాలన ...

# రోహిణిలో తనిఖీలు చేపట్టారు

మొదటిపేజీ తరువాయి

మొత్తం 3మల్టిపుల్ అంతస్తుల్లో ఈ ఆసుపత్రి నిర్వహణ కొనసాగుతుంది.

**ఇక్కడే కొత్త మలుపు తిరిగిన రోహిణి ఆసుప్రతి**

గత 4 సంవత్సరాలుగా పాత కొత్త బిల్డింగ్‌లో ఆసుపత్రి కార్యక్రమాలు జరుగుతున్న కేవలం పాత బిల్డింగ్‌లోనే ఆసుపత్రి నడుపుస్తున్నట్లు ఫైర్, ఎన్ఓసిని తీసుకుంటున్నారు. అధికారులకు మాములు ఇస్తూ, రోహిణి ఆసుపత్రి డైరెక్టర్ల పలుకుబడితో గత 4ఏండ్లుగా ఈ హాస్పిటల్‌ను నడిపిస్తున్నారు.

**ఆసుపత్రిలో ప్రమాదం జరిగితే బయటపడటం కష్టం**

కొత్తగా కట్టిన రోహిణి హాస్పటల్ బంగ్లాలో అగ్ని ప్రమాదం జరిగితే రోగులు బయటపడటం కష్టమే అంటున్నారు. బంగ్లా లోపలికి ఎన్ని దారులు ఉన్నా బయటకు మాత్రం సరైన దారులు లేవంటున్నారు. ఈ బంగ్లాకు ఫైర్ అధికారి ఎన్ఓసి ఇవ్వడం కష్టం కాబట్టి పాత సర్టిఫికెట్‌తో రెన్యువల్ చేస్తున్నారు. దానికి డియంఅండ్‌హెచ్‌వో, ఫైర్ ఆఫీసర్ మాములు తీసుకొని సహకరిస్తున్నారని నగర వాసులు పేర్కొంటున్నారు.

**నిష్పక్షపాతంగా తనిఖీలు జరగాలి –**

రోహిణి సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్‌లో తనిఖీలు నిష్పక్షపాతంగా జరగాలని, రాబోయే రోజుల్లో ఆస్పత్రిలో ఎలాంటి అగ్నిప్రమాదాలు జరగకుండా ఉండాలని, ఒక వేళ జరిగిన రోగులకు ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా పేషెంట్లు బయటపడాలని హన్మకొండ జిల్లా ప్రజలు కోరుకుంటున్నారు.

**ఆసుపత్రిపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించాలి**

రోహిణి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ రెన్యువల్ విషయంలో జరుగుతున్న ఫైర్ ఎన్ఓసిని అధికారులతో క్షుణ్ణంగా పరిశీలించి తగు చర్యలు తీసుకుంటేనే భవిష్యత్తులో ఈ హాస్పిటల్‌పై ఎలాంటి నష్టం జరగకుండా ఉంటుందని జిల్లా ప్రజలు కోరుకుంటున్నారు.

## యుగాండ దేశంలో జనగామ జిల్లావాసి మృతి

**జనగామ టౌన్, అక్టోబరు 5 ప్రభాతవార్త :**



యుగాండ దేశంలో జనగామ జిల్లాకేంద్రానికి చెందిన ఓ వ్యక్తి మృతిచెందాడు. సంఘటనకు సంబంధించిన కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... యుగాండ దేశంలో ఓ కంపెనీ సెక్యూరిటీ గార్డు జరిపిన కాల్పుల్లో జనగామ జిల్లాకేంద్రంలోని గిర్నిగడ్డకు చెందిన తిరుమలేష్ (44) మృతిచెందినట్లు తెలిపారు. తిరుమలేష్ మృతదేహంకోసం కుటుంబ సభ్యులు ఎదురుచూస్తున్నారు. కాగా, తిరుమలేష్ యుగాండ దేశంలో ఓ ప్రైవేటు కంపెనీలో ప్రాజెక్టు ఇంజనీర్‌గా పనిచేస్తుండగా, తిరుమలేష్‌కు కుమారుడు, కుమార్తె ఉండగా కుమారుడు, భార్యతోపాటు తిరుమలేష్ యుగాండ దేశంలో జాబ్‌చేస్తున్నారు. కాగా, తన కుమారుడు యుగాండ దేశానికి మూడుసార్లు వెళ్లాడని తిరుమలేష్ తల్లి రోధిస్తూ కుమారుడి మృతదేహాన్ని త్వరగా పంపించే ఏర్పాట్లు చేయాలని, ఇంటికి పెద్దవాడైన తిరుమలేష్ మృతిపట్ల కుటుంబ సభ్యులు చేస్తున్న రోధనలు పలువురిని కలచివేశాయి.

# జీఎం కార్యాలయం కేంద్రంగా దళారుల దందా...?

మొదటిపేజీ తరువాయి

తాజాగా సింగరేణిలో అద్దె వాహనాల టెండర్లు దక్కించుకున్న సుమారు 24 మంది భూనిర్వాసితుల నుండి గుట్టుచప్పుడు కాకుండా ఒక్కొక్కరి వద్ద నుండి రూ. 30 వేల చొప్పున వసూలు చేయటం భూపాలపల్లి ప్రాంతంలో చర్చనీయాంశంగా మారింది. వసూలు చేసిన దళారులు ఏకంగా సింగరేణి ఉన్నతాధికారి పేరును వాడుకోవటం సర్వత్రా పలు విమర్శలకు తావిస్తున్నది. వాస్తవానికి సదరు అధికారి ఆదేశాల మేరకు చేశారా లేక జీఎం కార్యాలయంలోని పర్చేస్ విభాగంలో టెండర్ వ్యవహారంను తెలుసుకొని ఈ తంతును సాగించారనే విషయం బయటపడాల్సి ఉంది. ఈ అక్రమ వ్యవహారంను నడిపించిన దళారులు ప్రతి రోజు జీఎం కార్యాలయం పరిసరాల్లో ఉంటూ దందాను సాగిస్తున్నట్లు తెలుస్తోంది. జీఎం కార్యాలయంకు వచ్చే వారి విషయంలో అధికారులు వారి వివరాలను తెలుసుకొని అనుమతి ఇవ్వటం జరుగుతుంది. కాని వారి విషయంలో రోజు వారు జీఎం కార్యాలయంకు రావటం చర్చనీయాంశంగా మారింది. వారికి జీఎం కార్యాలయంలో ప్రతి రోజు పనులు ఉంటాయా అనేది ప్రశ్నగా మారింది. ఓ వైపు భూములు కోల్పోయిన నిర్వాసితులు భూములు లేక ఉపాధి కరువై కనీసం అద్దె వాహనాలను నడుపుకుంటూ జీవనం సాగిస్తామని అనుకున్న క్రమంలో దళారులు రంగప్రవేశం చేసి ముక్కు పిండి రూ. 30 వేల చొప్పున వసూలు చేయటం పట్ల ఆయా కుటుంబాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భూపాలపల్లి ఏరియాలో బోలోరో, క్యాంపర్లు, వ్యాన్లు, అంబులెన్స్ వంటి పలురకాల వాహనాలను అద్దె ప్రాతిపదికన సింగరేణి సంస్థ ఓపెన్ టెండర్లను పిలవటం జరిగింది. మొత్తం 25 వాహనాలను టెండర్లను పిలవగా అందులో 24 వాహనాలకు డ్రా తీయగా మరో వాహనంకు టెండర్‌ను నిలుపుదల చేశారు. టెండర్లను దాఖలు చేసుకునేందుకు భూనిర్వాసితులకు మాత్రమే అవకాశం కల్పించగా పలువురు నిర్వాసితులు టెండర్లను వేయటం జరిగింది. కాగా టెండర్ డ్రా తీసిన అనంతరం రంగంలోకి దిగిన ఇద్దరు దళారులు వారికి ఆర్డర్ కాపీలను అప్పగించాలంటే ఒక్కో వాహనం వచ్చిన నిర్వాసితులు రూ. 30 వేల చొప్పున చెల్లించాలని డిమాండ్ చేయగా తప్పనిసరి పరిస్థితుల్లో బయపడి అట్టి మొత్తంను దళారులకు అప్పగించినట్లు తెలుస్తోంది. రూ. 30 వేలు ఇస్తేనే మీకు ఆర్డర్ కాపీలు వస్తాయని లేకుంటే రద్దు అవుతాయని బెదిరింపులకు గురిచేయటంతో దిక్కుతోచని నిర్వాసితులు అట్టి మొత్తంను దళారులకు అప్పగించినట్లు సమాచారం. ఈ వ్యవహారం బయటకు రావటంతో సింగరేణి అధికారులు సైతం రహస్యంగా విచారణ చేస్తున్నట్లు తెలిసింది.

## ఘనంగా జెడ్పిలో నాన బియ్యం బతుకమ్మ వేడుకలు

**ఖమ్మం కల్చరల్, అక్టోబర్ 5, ప్రభాతవార్త:**

నగరంలో జిల్లా పరిషత్ కార్యాలయంలో 4వరోజు నానబియ్యం బతుకమ్మ వేడుకలను తెలంగాణ సంస్కృతి,సాంప్రదాయాలకు ప్రతీకగా ఘనంగా నిర్వహించారు. 4వరోజు శనివారం సాయంత్రం పూల పండుగ బతుకమ్మ వేడుకల్లో భాగంగా జెడ్పిలో పూలతో పేర్చిన బతుకమ్మలతో జెడ్పి సిఈవో దీక్షరైనా,డిప్యూటీ జెడ్పిసిఈవో నాగలక్ష్మి పెద్ద ఎత్తున మహిళలు, వివిధ శాఖలలోని మహిళా అధికారులు, సిబ్బంది పాల్గొని గౌరమ్మ తల్లిని పూజించి ఆటపాటలతో బతుకమ్మ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు.

## విద్యుద్ఘాతంతో రైతు మృతి

**సబ్ స్టేషన్ ఎదుట బంధువుల ఆందోళన**

చింతకాని ప్రభాతవార్త



విద్యుద్ఘాతంతో రైతు మృతి చెందిన మండల పరిధిలో లచ్చగూడెం గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం లచ్చగూడెం గ్రామానికి చెందిన గూని ప్రసాద్(57) అనే రైతు శనివారం ఉదయం తన వరి పొలం చూడాటానికి వెళ్ళాడు. గత మూడు రోజుల కిందట సంబవించిన గాలి దూమారంతో అకాల వర్షం వల్ల విద్యుత్ తీగలు తెగి తన వరి పొలంలో పడ్డాయి. తెగి పడి ఉన్న విద్యుత్ తీగలను ప్రసాద్ చూసుకోకపోవడంతో నప్రమాదవశాత్తు వాటికి తగిలి అక్కడిక్కడే మృతి చెందాడు.దీంతో విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్లనే రైతు మృతి చెందాడని కుటుంబ సభ్యులు కొదుమూరు సమీపన ఉన్న విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద ఆందోళనకు దిగారు. విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు ఘటన స్థలికి చేరుకుని రైతు కుటుంబానికి న్యాయం జరిగేలా చేస్తామని హామీ ఇచ్చి ఆందోళణ విరమింపజేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సీఐ సాగర్, ఎస్ఐ నాగుల్ మీరాలు తెలిపారు.

# నగరం పరిశుభ్రంగా ఉంటేనే మనం ఆరోగ్యంగా ఉంటాం





రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్,సహకార,చేనేత,జౌళిశా ఖమాత్యులు తుమ్మల నాగేశ్వరరావు

**ఖమ్మం, అక్టోబర్ 5, ప్రభాతవార్త:**

ఖమ్మం పట్టణం పరిశుభ్రంగా ఉంటేనే మనమంతా ఆరోగ్యంగా ఉంటామని, ఇది ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత,జౌళిశాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం రాపర్తినగర్ 58వ డివిజన్‌లో టియుఎఫ్ఐడిసి నిధులు రూ.కోటి 10లక్షలతో చేపట్టిన స్టార్మ్ వాటర్ డ్రైన్, సిసి రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 58వ డివిజన్ పెద్ద డివిజన్ అని కొత్త కాలనీలు, ఇంటి నిర్మాణాలు వస్తున్న ఒదున అవసరమైన రోడ్లు, డ్రైన్,మొదలగు మౌళిక వసతులు కల్పించడానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. దొరై కాలనీలో మౌళిక వసతుల కల్పన కోసం కోటి రూపాయలు మంజూరు చేస్తున్నామని, వీటిని స్థానిక అవసరాలకు వినియోగించాలని మంత్రి సూచించారు. ప్రజలు బాగా ఇబ్బంది పడుతున్న ప్రాంతాల్లో ముందు పనులు చేయాలని మంత్రి ఇంజనీర్లు, కాంట్రాక్టర్లు, మున్సిపల్ కమిషనర్‌లను ఆదేశించారు.

ప్రభుత్వం చేపట్టే పనులు పది కాలాల పాటు ఉండే విధంగా చూడాలని ప్రస్తుతం వేసే రోడ్లు, డ్రైయిన్లు నాణ్యతతో ఉండాలని, లెవెలింగ్ సరిగ్గా ఉండాలన్నారు. ప్రభుత్వం ఖర్చు చేస్తున్న డబ్బులను సద్వినియోగం చేసుకోవాలని, ప్రజలు పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా చూడాలని, ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలన్నారు. ఖాళీ స్థలాల్లో మురికి నీరు వచ్చి, దోమలు, పందులు ఉండటం వల్ల జబ్బులు వస్తాయన్నారు. నగరంలోని ఖాళీ స్థలాల యాజమానులతో మాట్లాడి భూమి లెవెలింగ్ చేసి, నీరు నిల్వకుండా చూడాలని, అక్కడ చెత్త లేకుండా ఫెన్సింగ్ ఏర్పాటు చేయాల్సిన బాధ్యత ఉందని ఖాళీ స్థలాల్లో మురికి తొలగించేందుకు ప్రత్యేక కార్యచరణ అమలు చేయాలని, సదరు స్థలం ఓనర్లతో శుభ్రం చేయించాలన్నారు. ప్రజలకు అసౌకర్యం కలిగి, ప్రజలు ఆశించినప్పుడు మాత్రమే రోడ్లు వెడల్పు పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. ఖమ్మం నగర అభివృద్ధికి పకడ్బందిగా చర్యలు తీసుకుంటామన్నారు.

నగర మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ అభివృద్ధికి మారు పేరు తుమ్మల అని ఖమ్మంలో ఎక్కడ ఏం చేయాలో సంపూర్ణ అవగాహన ఉన్న నాయకులన్నారు. వంద మందికి ఉపయోగపడే పనులను మంత్రి తప్పనిసరిగా చేస్తారన్నారు. డ్రైయిన్ పనులపై మంత్రి ప్రత్యేక దృష్టి సారించారని, మిగిలిన రోడ్లు, డ్రైయిన్ పనులు చేపడతామని ప్రజల అవసరాలు తీర్చడమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. ఖమ్మం పట్టణాన్ని పచ్చదనంగా, పరిశుభ్రంగా ప్రశాంతంగా తీర్చిదిద్దడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు.

ఖమ్మంనగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ టియుఎఫ్ఐడిసి క్రింద వచ్చిన రూ.100కోట్ల అభివృద్ధి నిధుల్లో 58వ డివిజన్ పనులకు రూ.కోటి 10లక్షలు మంజూరు అయ్యాయని, వర్క్ ఆర్డర్ ఇచ్చామని, 2రోజుల్లో పనులు ప్రారంభిస్తామని, 2నెలల కాల వ్యవధిలో నాణ్యతా ప్రమాణాలతో పనులు పూర్తి చేస్తామన్నారు.

58వ డివిజన్ కార్పొరేటర్ దోరేపల్లి శ్వేత మాట్లాడుతూ డివిజన్ అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని, 75శాతంరోడ్లు నిర్మాణ పనులు పూర్తి చేశామని, పెండింగ్ రోడ్లు నిర్మాణ పనులు 80శాతం పైగా పెండింగ్ ఉన్న డ్రైయిన్ పనులు పూర్తి చేసేందుకు మంత్రి ప్రత్యేక దృష్టి సారించాలని కార్పొరేటర్ కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కమర్తపు మురళీ, ఖమ్మం అర్బన్ మండల తహశీల్దార్ సిహెచ్ స్వామి, ప్రజా ప్రతినిదులు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పర్ణశాల దేవాలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

దుమ్ముగూడెం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాల శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవాలయంలో దేవీ శరన్నవరాత్రి మహోత్స



వాలలో భాగంగా అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేసి విశేష పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వేదమంత్రాలతో ప్రత్యేక పూజలను నిర్వహించి కుంకుమార్చన తదితర కార్య క్రమాలను నిర్వహించారు. అనేకమంది భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇంచార్జ్ అనిల్‌కుమార్, ఆలయ అర్చకులు భార్గవాచార్యులు, నర్సింహాచార్యులు, శ్రీరంగం వెంకటాచార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మంచినీళ్ల చెరువు కలుషితంపై కదిలిన జిల్లా యంత్రాంగం

## - పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో

## క్షుణ్ణంగా పరిశీలన



రాయపర్తి, అక్టోబరు 5 ప్రభాతవార్త :

రాయపర్తి మండల హెడ్‌క్వార్టర్‌లోని మంచినీళ్ల చెరువు నీరు కలుషితం గురించి వార్తాపత్రికల్లో ప్రచురితమైన కథనాలు, రాయపర్తి పరిరక్షణ కమిటీ కలెక్టర్‌కు గ్రీవెన్స్ సెల్‌లో చేసిన ఫిర్యాదు మేరకు జిల్లాయంత్రాంగం శనివారం సందర్శించారు. ఈసందర్భంగా సత్యనారాయణ పౌల్ట్రీ హెచ్చరీస్ (కోళ్లఫారం) వ్యర్థాలను, దుర్గంధ భరితమైన వాసన పరిశీలించడానికి పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఏఈ సుభాష్, ఆర్‌డబ్ల్యుఎస్ డీఈ, ఏఈలు, ఇరిగేషన్ డీఈ, ఏఈలు, స్థానిక తహసీల్దార్, ఎంపీడీవో అధికారులతోపాటు పౌల్ట్రీ ఫారంకు సంబంధించిన మేనేజ్మెంట్ ఎర్రబెల్లి ప్రదీప్‌రావు, రాయపర్తి గ్రామ పరిరక్షణ కమిటీ సభ్యులు చెరువు చుట్టుపరిసరాలు సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా కోళ్లఫారం వ్యర్థాలను ఏవిధంగా బ్రాయిలర్‌లో కాల్చి బూడిద చేస్తున్నారు. దాంతో బయటకు వెలువడే దుర్గంధంను పరిశీలించారు. కాగా, పౌల్ట్రీ హెచ్చరీస్‌ను బంద్ చేయాలని రాయపర్తి పరిరక్షణ కమిటీ సభ్యులు నిలదీశారు. 20వేల మంది జనాభా ఉండే ఈ గ్రామానికి ప్రధాన నీటి వనరుగా ఉన్న తాగునీటి మంచినీళ్ల చెరువును కాలుష్యం చేస్తున్నారని వారు ఆగ్రహం వ్యక్తంచేశారు. ఒక ప్రజాక్షేత్రంలో ఉన్న లీడర్‌గా మీరు ఏం సమాధానం చెబుతారని వారు ఈసందర్భంగా ప్రశ్నించారు. దుర్గంధ పూరిత వాసన వస్తుందని పరిశీలించిన అధికారులు మంచినీటి చెరువులో శాంపిల్స్‌ను పీసీబీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఏఈ సేకరించి నమూనాలను ల్యాబ్‌కు పంపిస్తామని తెలియచేశారు. దీని రిపోర్టు వారం నుంచి పదిరోజులలో వస్తుందని అధికారులు తెలియచేశారు. ఈసందర్భంగా పౌల్ట్రీఫామ్‌ను మూసివేసి దుర్గంధ భరితమైన వాసన, కాలుష్యకోరలనుంచి మమ్ములను కాపడాలని విచారణకు వచ్చిన అధికారులకు రాయపర్తి పరిరక్షణ కమిటీ సభ్యులు, రైతులు, మత్స్యకారులు కోరారు.

# అస్థవ్యస్తంగా సెంట్రల్ లైటింగ్ నిర్వహణ

## ప్రధానరోడ్డుపై వెలగని సెంట్రల్ లైటింగ్

పరకాల,ప్రభాతవార్త:



పరకాల మున్సిపల్ పరిదిలో సెంట్రల్ లైటింగ్ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. మున్సిపల్ అధికార, పాలకవర్గాలు అనుసరిస్తున్న భాద్యతారాహిత్య, వైఖరి నిర్లక్ష్యపూరిత దోరణులతో నిర్వహణ లోపభూయిష్టంగా మారింది. దీంతో అర్ధశాతానికి పైగా సెంట్రల్ లైటింగ్ లైట్లు వెలగడం లేదు. బస్టాండ్ నుండి నూతన మున్సిపల్ కార్యాలయానికి వెళ్లే వెల్లంపల్లి రోడ్డు మార్గంలో పాటు జాతీయ రహదారి మార్గంలో అంబేద్కర్ విగ్రహ కూడలి నుండి హన్మకొండ రోడ్డు భూపాలపల్లి రోడ్డు పెట్రోల్ బంకు ఆర్టీసీ బస్టాండ్ నుండి బస్సు డిపో వరకు అధిక శాతం లైట్లు వెలగడం లేదు. లక్షలాది రూపాయలు వెచ్చించి ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ వ్యవస్థ అలంకార ప్రాయమయ్యే స్థితికి చేరుకుంటోంది, రాత్రి వేళల్లో లైట్లు వెలగక పట్టణవాసులు పాట్లు పడుతున్నారు. ఉన్నతాధికార యంత్రాంగం సెంట్రల్ లైటింగ్ నిర్వహణ వ్యవస్థను మెరుగుపరిచేందుకు అవసరమైన చర్యలు చేపట్టి సమస్యను పరిష్కరించాలని పట్టణవాసులు ముక్తకంఠంతో కోరుతున్నారు.



# మొరంపల్లి బంజర పీహెచ్‌సీను తనిఖీ చేసిన డీహెచ్

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



మొరంపల్లి బంజర్ పీహెచ్‌సీను ఆకస్మికంగా డైరెక్టర్ ఆఫ్ హెల్త్ డా. బీ. రవీంద్రనాయక్ శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీ పరిధిలో అందుతున్న వైద్యసేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఐపీ వార్డు, ఓపీ వార్డు, రక్త పరీక్షల గదిని, ఫార్మాసీ మందుల గదిని పరిశీలించారు. అత్యవసర మందులు నిల్వలలను పరిశీలించి, రోగులకు రక్త పరీక్ష వివరాలను అడిగి తెలుసుకున్నారు. కాన్పు అయిన మహిళను రోగులతో వైద్య సేవల గురించి ఆరా తీశారు. సీజనల్ వ్యాధులపై మలేరియా, డెంగ్యూ వ్యాధులపై సిబ్బంది అందరూ అవగాహణ కలిగి ఉండి ప్రజలకు చైతన్యం పరచాల్సిందిగా సూచించారు. జాతీయ వైద్య కార్యక్రమాలన్ని కూడా ప్రజలకు సేవలు అందించాల్సిందిగా కోరారు. సిబ్బంది వివరాలు ఖాళీల గురించి అడిగి, మెరుగైన వైద్య సేవలు గిరినజ నిరుపేదలకు అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఎం అండ్ హెచ్‌వో ఎల్. భాస్కర్‌నాయక్, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డా. బాలాజీ, జిల్లా టీబీ ఆఫీసర్ సాయికళ్యాణ్, జిల్లా మాస్ మీడియా అధికారి ఫియాజ్, పీహెచ్‌సీ వైద్యాధికారి ఎం. లక్ష్మి సాహితి, పాల్గొన్నారు.

# వరికి రూ.500ల బోనస్ చెల్లించాలి

## -సీపీయం పార్టీ డిమాండ్

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

లావు వడ్లకు రాష్ట్ర ప్రభుత్వం రూ.500లు బోనస్ చెల్లించాలని సీపీయం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు యలమంచి వంశీకృష్ణ డిమాండ్ చేశారు. సీపీయం పార్టీ ములకపాడు శాఖ మహాసభ యలమంచి సీతారామయ్య భవన్‌లో పూనెం రాజులు అధ్యక్షతన శనివారం జరిగింది. శాఖ మహాసభ సందర్భంగా పూనెం రాజులు పతాకావిష్కరణ చేశారు. అనంతరం జరిగిన శాఖ మహాసభలో వంశీకృష్ణ పాల్గొని మాట్లాడుతూ … రైతులు పండించిన లావు వడ్లకు ప్రభుత్వం బోనస్ చెల్లించాలని, సన్నవడ్లకే బోనస్ ఇస్తామని అనడం ఎన్నికల హామీని కాంగ్రెస్ ప్రభుత్వం కప్పినట్లు అవుతుందని ఆయన దుయ్యబట్టారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ చాలా స్పష్టంగా మ్యానిఫెస్టోలో రైతులు పండించే ప్రతి క్వింటా ధాన్యానికి రూ.500లు బోనస్ చెల్లిస్తామని రైతులకు హామీ ఇచ్చిందని ఆయన గుర్తు చేశారు. ప్రభుత్వ నిబందనల వల్ల దొడ్డు వరి సాగు చేసే రైతులు నష్టపోతారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

## నేరాలు-దారుణాలు

# వందనకు డాక్టరేట్

ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 5 ప్రభాతవార్త :



మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం బిజినెస్ మేనేజ్మెంట్ పరిశోధకురాలు కందుకూరి వందనకు విశ్వవిద్యాలయ పరీక్షల విభాగం నియంత్రణ అధికారి ఆచార్య జి. ఉపేందర్‌రెడ్డి డాక్టరేట్ ప్రకటించారు. డాక్టర్ కె. వందన ఎ స్టడీ ఆఫ్ వర్క్ లైఫ్ బ్యాలెన్స్ విత్ స్పెషల్ రిఫరెన్స్ టు మెడికల్ ప్రాక్టీషనర్స్ ఆఫ్ వరంగల్ డిస్ట్రిక్ట్ అనే అంశంపై ప్రొఫెసర్ అల్వాల రవి పర్యవేక్షణలో పూర్తి చేశారు. హన్మకొండలోని సురేంద్రపురి కాలనీకి చెందిన డాక్టర్ కె. వందన కాకతీయ యూనివర్శిటీ పీజీ కళాశాల నుంచి ఎంబీఏ పూర్తి చేశారు. పీహెచ్‌డీ పూర్తి కావడానికి నా భర్త డాక్టర్ కొమురయ్య కృషి అని తెలిపారు. వందనకు కుటుంబ సభ్యులు, విద్యార్థులు, అధ్యాపకులు అభినందనలు తెలియచేశారు.

# అదుపుతప్పి వృద్ధుడు మోటార్ సైకిల్‌పై పడి మృతి

ప్రభాతవార్త ఎల్కతుర్తి:



మండలంలోని పెంచికలపేట గ్రామానికి చెందిన సురకంటి రాజిరెడ్డి తండ్రి మల్లారెడ్డి(70) వల్భాపూర్‌లోని ఎస్ఆర్ఆర్ కాలేజీ వద్ద అదుపుతప్పి మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. తన కుమారుడు తిరుపతిరెడ్డి పోలీస్ స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం వ్యవసాయ పనులపై టీవీఎస్ మోటార్ వెహికల్‌పై వెళుతున్న క్రమంలో అదుపుతప్పి కింద పడిపోగా తలకు తీవ్ర గాయాలు కాగా హుటాహుటిన ఎంజీఎంకు తరలించగా వైద్య పరీక్షలు జరుగుతుండగా మృతి చెందినట్లు స్థానిక పోలీస్ స్టేషన్‌లో మృతుడి కుమారుడు తిరుపతి రెడ్డి ఫిర్యాదు చేశారు. వారు చెప్పిన ఫిర్యాదు ప్రకారం స్థానిక ఎస్సై గోదావరి రాజ్‌కుమార్ పర్యవేక్షణ చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వారు తెలిపారు.

# శాకాంబరి దేవి అవతారంలో అమ్మవారు

## ఘనంగా మహాన్నదాన వితరణ కార్యక్రమం

## అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంబించిన సీఐ, మున్సిపల్ కమిషనర్

పరకాల, ప్రభాతవార్త:



పరకాల పట్టణంలోని కనకదుర్గమ్మ, మదన పోచమ్మ ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 3వ రోజు శాకాంబరీదేవి అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ప్రత్యేక పూజల అనంతరం పరకాల సీఐ క్రాంతికుమార్, మున్సిపల్ కమిషనర్ నర్సింహ అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆలయకమిటి సభ్యులు బండి సారంగపాణి, దేవునూరి మేఘనాథ్, నాగెల్లి రంజిత్, ఇంగిలి వీరేష్‌రావు, మూసినపల్లి శివప్రసాద్, కంచం రవి, నిఖిల్, రాకేష్, రాజేంద్రప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.


**NATIONAL SEEDS CORPORATION LIMITED**
(A Government of India Undertaking)
"An ISO 9001:2015 & ISO 14001:2015 Company"
REGIONAL OFFICE, 17-11, Tukaram Gate, Lalaguda, Secunderabad-500017.(TG) PH: 040 -27731152, 27730635
Mail ID- rm.secunderabad@indiaseeds.com

**E-TENDER NOTICE**

E-Tenders are invited for **"Repair & Renovation Work (Civil & Electrical) of Godowns, Office Building and infrastructure at Area office NSC, Warangal"**. The Bid may be Seen & downloaded from NSC portal/website https://indiaseeds.enivida.com and www.indiaseeds.com. The last date for submission of Bids is **28.10.2024 at 03.00 P.M. and will be opened on same day at 03.30 P.M.** The detailed terms and conditions can be seen from tender schedule / website. Any changes will be placed only on NSC web-site.

F. No. Engg(R&M-Warangal)/NSC: HYD/24-25
DATED: 05.10.2024

(A BRITTO)
REGIONAL MANAGER

# నిస్వార్థ ప్రజాసేవకు ఆదర్శప్రాయుడు వెంకటస్వామి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**-ఘనంగా స్వర్గీయ వెంకటస్వామి జయంతి వేడుకలు**

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి



వెంకటస్వామి నిస్వార్థంగా ప్రజాసేవకు అంకితమై తన రాజకీయ జీవితంలో ఎంతో మందికి ఆదర్శప్రాయంగా నిలిచారని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శనివారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో వెంకటస్వామి జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ వెంకటస్వామి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ..స్వర్గీయ గడ్డం వెంకటస్వామి జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించుటకు ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. ఈసందర్భంగా వెంకటస్వామి సేవలనుస్మరించుకుంటే, ఆయన ఆశయాలను నేటి తరాలకు అస్త్రశమని తెలిపారు. స్వర్గీయ గడ్డ వెంకటస్వామి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలో వివిధ శాఖల మంత్రిగా పని చేశారని, ప్రజలకు విశేష సేవలు అందించారని ఆయన త్యాగం, అంకితభావం, సామాజిక న్యాయం కోసం చేసిన కృషి చిరస్థాయిగా నిలుస్తాయని అన్నారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మీ, ఉద్యానవన శాఖ అధికారి సంజీవరావు, సంక్షేమ శాఖ అధికారి చిన్నయ్య, పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ కుమారస్వామి, వ్యవసాయ అధికారి విజయభాస్కర్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి కుసుమ కుమారి, కలెక్టరేట్ ఏఓ ఖాజా, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## మాజీ వైస్ ఎంపిపి కుటుంబానికి పరామర్శ

మహదేవపూర్(కాటారం), అక్టోబర్ 5, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండల బొమ్మాపూర్ గ్రామానికి చెందిన మాజీ వైస్ ఎంపిపి బండం పుష్పలత ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించగ మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ శనివారం వారి కుటుంబ సభ్యులను పరమార్శించారు. వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి వెంట బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు లింగంపల్లి శ్రీనివాసరావు, మహదేవపూర్ మాజీ సర్పంచ్ శ్రీపతి బాపు, కారెంగుల బాపురావు, బిఆర్ఎస్ నాయకులు, మృతురాలి కుటుంబ సభ్యులు, తదితరులు ఉన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కాటారం, అక్టోబర్ 5, ప్రభాతవార్త

33కెవి ధన్వాడ సబ్‌స్టేషన్‌లో పవర్ ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతుల కారణంగా నేడు ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 4గంటల వరకు సింగల్ ఫేస్ సప్లై మాత్రమే ఉంటుందని కాటారం విద్యుత్ శాఖ ఏఈ బత్తిని మేఘానాథ్ శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. కావున రైతులు, సంబంధిత వినియోగదారులందరూ గమనించి విద్యుత్ సిబ్బందికి సహకరించగలరని కోరారు.

## కాటమయ్య కవచంపై గీత కార్మికులకు అవగాహన

మహాముత్తారం, అక్టోబర్ 5, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం గీత కార్మికులను ప్రమాదాల భారిన బయటపడాలనే సదుద్దేశ్యంతో జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మడలంలో ఎక్సైజ్, బీసీ వేల్ఫేర్ శాఖల ఆధ్వర్యంలో కల్లుగీత కార్మికులకు ఉపయోగపడే కాటమయ్య రక్షా కవచం గురించి అవగాహన, శిక్షణ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా కాటమయ్య కవచం ఉపయోగం గురించి క్షుణ్ణంగా వివరించారు. మండలంలోని 30మంది కల్లు గీత కార్మికులకు శిక్షణ, అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో కాటారం ఎక్సైజ్ ఎస్సై బి.కిష్టయ్య, కానిస్టేబుల్లు వెంకటరాజ్, కోటేశ్వర్, కాటమయ్య రక్షా కవచన ట్రైనర్స్ గుర్రం శ్రీనివాస్, బత్తిని శ్రీనివాస్ కల్లు గీత కార్మికులు గడ్డం లింగయ్య గౌడ్, గజ్జల జంపయ్య గౌడ్, ముక్కెర రాజమల్లు గౌడ్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## బీఆర్ఎస్ నాయకులపై పెట్టిన అట్రాసిటీ కేసులను ఉపసంహరించుకోవాలి

**- జిల్లా ఎస్పీకి మాజీ ఎమ్మెల్యే రేగా వినతి**

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 5 :

పినపాక నియోజకవర్గంలోని బీఆర్ఎస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలపై అక్రమంగా పెట్టిన అట్రాసిటీ కేసులను ఉపసంహరించుకోవాలని కోరుతూ పినపాక మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు శనివారం జిల్లా ఎస్పీ రోహిత్‌రాజును కలిసి వినతిపత్రం అందజేశారు. పినపాక నియోజకవర్గంలోని అన్నిమండలాల్లో బీఆర్ఎస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలపై స్థానిక కాంగ్రెస్‌నేతలతో బలవంతంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదులు చేయించి వేధింపులకు గురిచేస్తున్నారని, తక్షణమే అక్రమంగా బీఆర్ఎస్‌పార్టీ నేతలపై పెట్టిన కేసులను ఉపసంహరించుకోవాలని జిల్లా ఎస్పీని కోరినట్లు, జిల్లా ఎస్పీ స్పందించి పెట్టిన కేసులపై విచారణ జరిపి న్యాయం చేస్తామని హామీనిచ్చినట్లు మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు తెలిపారు.

## భూ నిర్వాసితులకు న్యాయం చేయండి

**-జిల్లా కలెక్టర్‌కు నిర్వాసితుల వినతి**

మల్హర్‌రావు, అక్టోబర్ 5, ప్రభాతవార్త



మండలకేంద్రమైన తాడిచర్ల మరియు ఆమ్లేట్ విలేజ్ కాపురం గ్రామాలలో జెన్‌కో ఆధ్వర్యంలో ఏఎంఆర్ సంస్థ నిర్వహిస్తున్న ఉపరితల బొగ్గు గనుల వలన తాము సర్వం కోల్పోయామని, గతంలో జెన్‌కో అధికారులు, ప్రభుత్వ అధికారులు తమకు న్యాయం చేస్తామని హామీలు ఇవ్వడం తప్ప చేసిందేమీ లేదని గడచిన 10సంవత్సరాలలో ప్రత్యక్ష నరకం అనుభవిస్తున్న ఉపరితల బొగ్గు గనుల భూనిర్వాసితులకు న్యాయం చేయాలని, డేంజర్ జోన్ పరిధిలో గల ఇండ్లను, మిగులు భూములను వెంటనే సేకరించి తమను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని శనివారం తాడిచర్ల భూనిర్వాసితులు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మకు కలిసి వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా నిర్వాసితులు మాట్లాడుతూ..ఈప్రాంత ప్రజలకు భూములు కోల్పోయిన నిర్వాసిత కుటుంబాలకు ఉపాధి కల్పిస్తామని, ఉద్యోగాలు ఇప్పిస్తామని మభ్యపెట్టి భూములు సేకరించిన జెన్‌కో అధికారులు ఆ దిశగా ఎలాంటి చర్యలు తీసుకోకపోగా మోతాదుకు మించి బ్లాస్టింగ్‌ని నిర్వహించడం వలన డేంజర్ జోన్ పరిధిలో నివాసం ఉంటున్న ప్రజలు దినదిన గండంగా గడుపుతున్నారని వారు వివరించారు. గతంలో తాము ధర్నా నిర్వహించిన సందర్భంలో అప్పటి ఆర్డీఓ, డీఎస్పీ జన్‌కో అధికారులు నాలుగు నెలల్లో సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చి సంవత్సరాలు గడుస్తున్న పట్టించుకున్న పాపన పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి డేంజర్‌జోన్ పరిధిలో గల ఇండ్లను సేకరించి, నిర్వాసిత కుటుంబ సభ్యులకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు రావుల కల్పన, బండి రాజయ్య, అక్కపాక సమ్మయ్య, అర్ని సత్యనారాయణ, రామిడి గట్టయ్య, బొబ్బిలి రమేష్, మల్లేష్, కామ బాపు, పాల్గొన్నారు.

## పదోన్నతి సన్మానోత్సవం

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 5 :



మణుగూరు సబ్‌డివిజన్ నందు అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్‌గా విధులు నిర్వహించిన కె.జీవన్‌కుమార్ డీఈగా పదోన్నతి పొందిన సందర్భంగా శనివారం మణుగూరు విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో పదోన్నతి సన్మానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. పదోన్నతిపై భద్రాచలం వెళుతున్న కె.జీవన్‌కుమార్‌ను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏడీఈ టి.వేణు, ఏఏవో పద్మావతి, సింగరేణి మాజీ ఏజీఎం నర్సిరెడ్డి, చర్ల ఏఈ యోహాన్, మణుగూరు ఏఈ జి.వేణుగోపాల్, ఏఈలు, జేఏవోలు, లైన్‌మెన్‌లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సబ్ కలెక్టర్‌ను కలిసిన మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు

కాటారం, అక్టోబర్ 5, ప్రభాతవార్త



కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్‌ను మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి, మాజీ జడ్పీటీసీ అంగోతు సుగుణ, మహిళా కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎలుబాక సుజాత శనివారం మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..మహిళల సమస్యలపైన ప్రత్యేక దృష్టి పెట్టి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కోరినట్లు తెలిపారు. కార్యక్రమంలో వారితో పాటు మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు ఉన్నారు.

## అన్నపూర్ణేశ్వరి దేవి అలంకరణలో అమ్మవారి దర్శనం

గణపురం, అక్టోబర్ 5, ప్రభాతవార్త

దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా వరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 3వ రోజు అన్నపూర్ణేశ్వరి దేవి అలంకరణ రూపంలో దర్శనమిచ్చారు. దుర్గామాత ఉత్సవ కమిటీ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం అమ్మవారిని పట్టు వస్త్రాలతో పూలమాలలతో ప్రత్యేకంగా అలంకరించి అమ్మవారికి ఇష్టమైన నైవేద్యాలను సమర్పించారు. పూజా కార్యక్రమాలలో భాగంగా సాయిబాబా దేవాలయ అర్చకులు వినయ్ అమ్మవారికి శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈసందర్భంగా చెలుమళ్ల సంపత్ స్వరూప దంపతులు తిరుణహరి కేశవమాధవ్, ఉషప్రియ దంపతులు అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు.



# ఆర్టీసి అమరవీరులకు నివాళ్లర్పించిన జేపీసీ నాయకులు

ప్రభాతవార్త- బాలసముద్రం:
వరంగల్-1, వరంగల్-2 డిపోలలో ఆర్టీసి అమరులకు జేపీసీ నాయకులు నివాళ్లర్పించారు. 2019 అక్టోబర్ ఐదు నుండి నవంబర్ 30 వరకు 55 రోజులు జరిగిన ఆర్టీసి కార్మికుల సమ్మెలో టిఆర్ఎస్ ప్రభుత్వ కేసిఆర్ నియంత పాలనలో జరిగిన ఆర్టీసి కార్మికుల 55 రోజుల సమ్మె కాలంలో కేసిఆర్ ప్రభుత్వం ఉక్కు పాదాలకు అనగదొక్కబడి సుమారు 38 మంది కార్మికులు బలయ్యారు. అసలు తెలంగాణ రాకముందు తెలంగాణ కోసం ఆర్టీసి కార్మికులు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడి బస్సులు అక్కడే నిలిపివేసి 27 రోజుల పాటు ఒక్క బస్సు కూడా కదలకుండా తెలంగాణ కోసం రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేశారు. అంతేకాక మిలియన్ మార్చ్‌లో అనేక మంది ఆర్టీసి కార్మికులు తెలంగాణ కోసం లాఠీ దెబ్బలు తింటమే గాక అనేక మంది జైళ్ల పాలయ్యారు. ఆర్టీసి సమ్మెతో జనజీవన స్రవంతి నిలిచిపోయి ఎక్కడ వారక్కడే ఉండిపోవడంతో రవాణా వ్యవస్థ పూర్తిగా నిలిచిపోవడంతో సమ్మె ప్రభావం అప్పటి కేంద్ర ప్రభుత్వంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టికి వెళ్లడంతో చివరికి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించింది. ఇది జనమెరిగిన సత్యం, తదనంతరం జరిగిన ఎన్నికల్లో కేసిఆర్‌కి అండదండలుగా ఆర్టీసి కార్మికులు టిఆర్ఎస్ పార్టీకి ఓట్లు వేయడంతో టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. వచ్చిన వెంటనే తెలంగాణ రావడానికి ప్రముఖ




పాత్ర వహించిన ఆర్టీసి కార్మికులకు అండదండలుగా ఉంటామంటూ కేసిఆర్ ప్రభుత్వం ఒకే ఒక్క 2013 పీఆర్సీ చేసింది. తదనంతరం టైం ప్రకారం పిఆర్సిలు చేస్తామని ఎటువంటి సమ్మెలు ఎటువంటి దీక్షలు తన ప్రభుత్వంలో ఉండవని అడగకముందే అన్ని ఇస్తామంటూ వాగ్దానం చేసిన కేసిఆర్ ప్రభుత్వం తిరిగి 2017 పిఆర్సి ఇవ్వకపోవడంతో 2019 అక్టోబర్ 5 వరకు చూసి గత్యంతరం లేని స్థితిలో ఆర్టీసి కార్మికులు సమ్మెలోకి వెళ్లవలసి వచ్చింది. అటువంటి సమ్మెకు కేసిఆర్ తన ఉక్కు పాదాలతో అణగదొక్కి పోలీస్ వ్యవస్థను అడ్డం పెట్టుకొని కార్మికులపై నిర్బంధకాండ పెట్టడంతో అనేక మంది కార్మికులు ప్రభుత్వ నిర్బంధ కాండను తట్టుకోలేక కొంత మంది ఆత్మహత్యలు చేసుకుంటే. మరికొంత మంది గుండెపోటుతో మరణించారు. ఇలా సుమారు 38మంది ఆత్మబలిదానం చేసుకోవాల్సి వచ్చింది. అయినా కూడా ఆర్టీసి కార్మికుల సమస్యలు పరిష్కారం కాలేదు, చివరికి తప్పనిసరి పరిస్థితుల్లో ప్రభుత్వ నిర్బంధకాండను తట్టుకోలేక ఆర్టీసి కార్మికులు విధుల్లో చేరవలసి వచ్చింది. ఇలా టిఆర్ఎస్ ప్రభుత్వ నిర్బంధకాండకు గురై ప్రాణాలు పోగొట్టుకున్న అమరులను గుర్తు చేసుకుంటూ అక్టోబర్ 5న వారిని స్మరించుకుంటూ నేడు రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసి జేపీసీ ఆధ్వర్యంలో అన్ని డిపోలలో వారికి జేపీసీ శ్రద్ధాంజలి ఘటించారు. 2001లో ఉమ్మడి రాష్ట్రంగా ఉన్న ఆంధ్రప్రదేశ్‌లో ఆర్టీసి కార్మికుల సమస్యల కోసం సమ్మె చేసి 24 రోజులు సమ్మె చేయడం జరిగింది. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయకుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు జరిగిన సమ్మెలో టిడిపి ప్రభుత్వం ఉక్కుపాదంతో అనగదొక్కాలని చూసినా వీరోచితంగా పోరాడి కొన్ని సమస్యలు పరిష్కారించుకున్నారు. తదనంతరం జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ కుప్పకూలిపోయింది. అలాగే నేడు టిఆర్ఎస్ ప్రభుత్వం కూడా ఆర్టీసి కార్మికుల కోపాగ్నికి బలై ప్రభుత్వం కుప్పకూలడం జరిగిందని జేపీసీ నాయకులు తెలియజేశారు. ఏది ఏమైనా ఎన్ని ప్రభుత్వాలు మారినా తమ సమస్యలు పరిష్కారించడం లేదని రాబోయే కాలంలో తమ సమస్యలు పరిష్కారానికి జేపీసీగా రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెలోకి వెళ్తామంటూ జేపీసీ నాయకులు ప్రభాతవార్త తెలియజేశారు. హనుమకొండ డిపో ఎస్‌డబ్ల్యూఎఫ్ రీజినల్ కార్యదర్శి ఎల్లయ్య, కేఆర్ చారి, రమేష్, ఎల్లస్వామి, ఏడీసీలు మురళి, వెంకటేశ్వర్లు, మధు, రవి, వరంగల్ వన్ డిపో వరంగల్ నుండి జేపీసీ నాయకులు పాల్గొన్నారు.




## బిజెపితోనే గ్రామాల అభివృద్ధి

శాయంపేట అక్టోబర్ 5, ప్రభాతవార్త



బిజెపితోనే గ్రామాల అభివృద్ధి జరిగిందని భారత జనతా పార్టీ మండల అధ్యక్షులు గడ్డం రమేష్ అన్నారు. మండల కేంద్రంలో గడ్డం రమేష్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జయశంకర్ జిల్లా బిజెపి సభ్యత్వ ప్రభారిజన్నే మొగిళి హాజరై మాట్లాడుతూ దేశ ప్రధానమంత్రి నరేంద్రమోడి విశ్రాంతి లేకుండా దేశ ప్రజల కోసం పనిచేస్తూ సంక్షేమ పథకాలు అందిస్తూ అభివృద్ధి పథంలో మన దేశాన్ని అగ్రగామిగా ముందుకు పోతున్నాడని అన్నారు. కావున ప్రతి ఒక్క భారతీయుడు జనతా పార్టీకి మద్దతు 8800002024 నెంబర్‌కి మిస్డ్ కాల్ ఇచ్చి మద్దతు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రాయరాకుల మొగిళి, మండల ప్రధాన కార్యదర్శి నరహరిశెట్టి రామకృష్ణ, మోత్కూరు సత్యనారాయణ, కొత్తపల్లి శ్రీకాంత్, బూత్ అధ్యక్షులు మేకల సుమన్, భూతం తిరుపతి పాల్గొన్నారు.

## కెవిపిఎస్ జెండాను ఆవిష్కరించిన పోడేటి దయాకర్

పర్వతగిరి, అక్టోబర్ 5, ప్రభాతవార్త



కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం(కేవీపీఎస్) 26వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆ సంఘం పథకాన్ని పర్వతగిరి మండల కేంద్రంలో కేవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పోడేటి దయాకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1998 అక్టోబర్ రెండున ఆత్మగౌరవం సమానత్వం, కుల నిర్మూలన లక్ష్యాలతో సంఘం ఏర్పడిందన్నారు. కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ పిలుపుతో భాగంగా అక్టోబర్ 2 నుండి 7 వరకు వారోత్సవాలు నిర్వహించుకోవాలని పిలుపునిచ్చిందన్నారు. గడిచిన 26 సంవత్సరాల ఉద్యమ ప్రస్థానంలో దళితులు ఎదుర్కొంటున్న అసమానతలు, దాడులు దౌర్జన్యాలు కులాంతర మతాంతర వివాహ దంపతులపై హత్యలు, దౌర్జన్యాలపై నిరంతరం కేవీపీఎస్ పోరాడుతున్నదని ప్రజలు ఉద్యమాలలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం సాధన, గ్రామాల్లో దళితులకు రెండు ఎకరాల స్మశాన స్థలం కేటాయించడం, కరెంటు బిల్లు 200 యూనిట్లు ఉచిత కరెంటు సాధించిందన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ 1989 సాధించిందన్నారు. కులాంతర, మతాంతర వివాహ జంటలకు 10లక్షల నగదు కెవిపిఎస్ సాధించిన విజయాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మాదాసి యాకుబ్, మునిగే కుమారస్వామి, దుబ్బెర సురేందర్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## సూర్యనాయక్‌తండాలో పోలీస్, ఎక్సైజ్ దాడులు

-ఏడుగురిపై కేసు నమోదు

-స్థానిక ఎస్ఐ సిహెచ్ ప్రమోద్‌కుమార్

శాయంపేట, అక్టోబర్ 5, ప్రభాతవార్త



శాయంపేట మండలం సూర్యనాయక్‌తండా, గంగిరేణిగూడెం గ్రామాల్లో గుడుంబా స్థావరాలపై పరకాల ఏసీపీ కిషోర్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీస్ ఎక్సైజ్ అధికారులు పెద్ద ఎత్తున దాడులు నిర్వహించి 1500 లీటర్ల షుగర్ పానకం ధ్వంసం చేసి, 35 లీటర్ల గుడుంబా 10 కేజీల ఈస్ట్ పౌడర్లను సీజ్ చేసి ఏడుగురు వ్యక్తులపై కేసులు నమోదు చేయడం జరిగిందని స్థానిక ఎస్ఐ ఎస్పి హెచ్ ప్రమోద్‌కుమార్ తెలిపారు. అనంతరం గుడుంబా అనర్థాలపై తండా వాసులకు అవగాహన కల్పించినట్లు పేర్కొన్నారు. ఈ దాడులలో పరకాల ఏసీపీ కిషోర్‌కుమార్, పరకాల రూరల్ రంజిత్‌రావు, సిఐలు క్రాంతికుమార్, సంతోష్, ఎక్సైజ్ సిఐ తాతాజీ, ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ సిఐ రమేష్, చందర్, టాస్క్ ఫోర్స్ ఎస్ఐ అవోక్, రమేష్, సృజన్, ఎక్సైజ్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలకు మరింత చేరువలో ఆర్టీసి కార్గో సేవలు

ప్రభాతవార్త- బాలసముద్రం:
రాభోవు పండుగ కాలంలో ఆర్టీసి కార్గో లాజిస్టికల్ సేవలను వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని వరంగల్, ఖమ్మం రీజినల్ లాజిస్టిక్ ఏటీఎం టి.పవన్‌కుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 9 డిపోలలో 53 కార్గో కౌంటర్లు ఉన్నాయని అన్నారు. రాభోయే పండుగల కాలంలో వినియోగదారులు తమ పార్సల్లను తెలంగాణలోని అన్ని ప్రాంతాలకు, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్రలోని ముఖ్యమైన పట్టణాలకు కార్గో లాజిస్టిక్ ద్వారా వేగంగా భద్రంగా తమ పార్సల్లను అందజేయడం జరుగుతుందని పవన్‌కుమార్ తెలియజేశారు. కావున ప్రజలు, వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఆర్టీసి లక్కీడిప్ విజేతలకు బహుమతులు అందజేత

ప్రభాతవార్త- బాలసముద్రం:



తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వరంగల్-1 డిపో పరిధిలో నడుస్తున్న వరంగల్ నుండి నిజామాబాద్‌కు డిలక్స్ బస్సులలో మహిళా ప్రయాణికులకు హనుమకొండ డిలాక్స్ బస్సులలో మహిళా ప్రయాణికులకు హనుమకొండ బస్టాండ్ ప్రాంగణంలో శుక్రవారం డిపో మేనేజర్ వంగల మోహన్‌రావు చేతుల మీదుగా లక్కీడ్రా ద్వారా విజేతలను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ వంగల మోహన్‌రావు విలేకరులతో మాట్లాడుతూ మహిళలు డిలాక్స్ బస్సులలో ప్రయాణం చేసి సురక్షితముగా వారి గమ్యస్థానాలకు చేరుకొని లక్కీ డ్రా నందు బహుమతులను గెలుచుకున్నారని తెలిపారు. బహుమతులు అందుకున్న విజేతలు అరిఫాఖాం ఆర్మూర్ నివాసి, ఏ.నాగేశ్వరి హన్మకొండ నివాసి, షబానాబేగం కరీంనగర్ నివాసిలు ఉన్నారు. అనంతరం డిపో మేనేజర్ వరంగల మోహన్‌రావు మాట్లాడుతూ బస్సులో ప్రత్యేక గిఫ్ట్ బాక్స్‌లను ఏర్పాటు చేశామని మహిళా ప్రయాణికులు బస్సు దిగేముందు తమ టికెట్ వెనుక పేరు, ఫోన్ నెంబర్ రాసి గిఫ్ట్ బాక్సులో వేశారని తెలిపారు. ప్రతి 15 రోజులకు ఒకసారి డ్రా నిర్వహించి, గెలుపొందిన మహిళా ప్రయాణికులకు బహుమతులు అందజేశామని చెప్పారు. ఇట్టి కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ చొమ్మని సంతోష్‌కుమార్, ఏ.ప్రసన్నకుమార్, బస్టాండ్ ఎస్ఎం, సిబ్బంది బస్టాండ్‌లోని ప్రయాణికులు పాల్గొన్నారు.

# బుగులు వేంకటేశ్వరస్వామి వారి వార కళ్యాణం

ప్రభాతవార్త ప్రతినిధి జనగామ :
చిల్పూర్ మండలకేంద్రంలో అత్యంత ప్రసిద్ధిగాంచిన శ్రీ బుగులు వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం అర్చకులు వేదమంత్రోచ్చరణలతో స్వామివారి వారకళ్యాణంను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా వివిధ గ్రామాలు, పట్టణాల నుంచి భక్తులు



అధికసంఖ్యలో హాజరై స్వామివారి వారకళ్యాణంను కన్నులారా తిలకించారు. శ్రీస్వామివారి కళ్యాణం అనంతరం అన్నదాతలు రఘునాథపల్లి మండలం కంచనపల్లి గ్రామ వాస్తవ్యులైన చంద్రశేఖర్ చంద్రకళ దంపతులు, కుటుంబ సభ్యులు అన్నప్రసాద వితరణను నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో ఎస్.మోహన్‌బాబు, జూనియర్ అసిస్టెంట్ కె.మోహన్, ముఖ్య అర్చకులు బ్రాహ్మణపల్లి రవీందర్‌శర్మ, అర్చకులు సౌమిత్రి శ్రీరంగాచార్యులు, కృష్ణమాచార్యులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మేడారం అటవీ విధ్వంసాన్ని సందర్శించిన హన్మకొండ వాగ్దేవి కళాశాల విద్యార్థులు

**ములుగు, అక్టోబర్ 5, ప్రభాతవార్త :**

హన్మకొండలోని వాగ్దేవి డిగ్రీ అండ్ పీజీ కళాశాలల బీఎస్సీ ఫైనల్ ఇయర్ విద్యార్థులు వృక్షశాస్త్ర విభాగాధిపతి డా. సుతారి సతీష్ ఆధ్వర్యంలో ఆగస్టు 31 న ప్రకృతి వైపరీత్యం పీడనంలో తేడా వేగవంతమైన సమాంతర గాలుల వలన మేడారం తాడ్వాయి రహదారికి ఇరువైపుల 204 హెక్టార్లలో జరిగిన అటవీ విధ్వంసాన్ని సందర్శించి జరిగిన నష్టాన్ని చూసి తీవ్ర ఆందోళన చెందారు. ఈ సందర్భంగా క్షేత్ర పర్యటన కు నేతృత్వం వహించిన కేన్ మాన్ ఆఫ్ తెలంగాణ మరియు పర్యావరణ వేత్త డా. సుతారి సతీష్ మాట్లాడుతూ విధ్వంసం జరిగిన ప్రాంతంలో నేల స్వభావం, ఏప మొక్కలు పూర్తిగా వేళ్లతో సహ పడిపోయాయి. మోడాలు గా మారిన మొక్క జాతులు, ఏప మొక్కల జాతులు నష్టం జరుగకుండా ఉన్నాయి, ఇప్పుడిప్పుడే ఎదుగుతున్న మొక్కల జాతులు, గుల్మాలు, పొదలు, నష్టం జరుగకుండా ఉన్నాయి వివరించారు. ఇలాంటి విపత్తులో మనుషులకు ఎలాంటి ప్రాణ నష్టం జరుగకపోవడం అదృష్టమని తెలిపారు. అంతేకా, శాపల్లి, లవ్వాల ప్రాంతాలలో కూడా ఇలాంటి విపత్తే జరిగిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశాడు. మొత్తానికి రెండు గంటల వ్యవధిలో ఏటూరు నాగారం అభయారణ్యంలో 334 హెక్టార్లలో అటవీ ధ్వంసం జరిగిందని విద్యార్థులకు సతీష్ వివరించారు. విధ్వంసం జరిగిన ప్రాంతాలలో ఎలాంటి విదేశీ మొక్కల జాతులను ప్రవేశపెట్టవద్దని తెలిపారు. విధ్వంసం జరిగిన సమయం నుండి అధికారులు చేపడుతున్న మొక్కల లెక్కింపు, నెంబర్లు వేయడం క్షేత్ర స్థాయిలో ఆశాజనకంగా ఉందని అన్నారు. పడిపోయిన వృక్షాలు ఎవరు తీసుకెళ్లకుండా ఇంకా పటిష్టమైన చర్యలు



తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఏ. కవిత, కె. మనీషా, బి. రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### పోడుకు సహకరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలి పర్యావరణ వేత్త డా. సుతారి సతీష్

మంగపేట మండలం మల్లూరు సెక్షన్ పూరేడుపల్లి గ్రామపంచాయతీ పరిధి 48 కంపార్ట్‌మెంటన అటవీ ప్రాంతంలో మూడు వారాల నుండి సుమారు 50 హెక్టార్లలో భారీ వృక్షాలను తొలగిస్తూ పోడు చేస్తున్న వ్యక్తులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలని పర్యావరణ వేత్త డా. సుతారి సతీష్ ప్రభుత్వాన్ని కోరారు. అధికారుల పర్యవేక్షణ కొరవడటంతో పోడు చేస్తున్నారని, అందుకు సహకరిస్తున్న బీట్ ఆఫీసర్లపై చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు.

# మూడవ రోజు అన్నపూర్ణ దేవి అవతారంలో అమ్మవారు

### అన్నదానం చేసిన రైస్ మిల్లర్ల అసోసియేషన్



**ములుగు, అక్టోబర్ 5, ప్రభాతవార్త :** శ్రీ దుర్గా శరన్నవరాత్రి ఉత్సవములు మూడవ రోజు అన్నపూర్ణ దేవి అవతారంలో ఉదయం పూజా కార్యక్రమాలు నిర్వహించి మధ్యాహ్నం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమంలో భాగంగా ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసో సియేషన్ వారి



ఆధ్వర్యంలో అన్న ప్రసాదాన్ని భక్తులకు వితరణ చేశారు. సాయంత్రం అన్నపూర్ణాదేవి అవతారంలో 108 రకాల ప్రసాదాలతో అమ్మవారి నైవేద్యాలు అందించారు. అనంతరం భక్తులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు చింతలపూడి భాస్కర్ రెడ్డి, కమిటీ సభ్యులు గట్ల సత్యనారాయణ రెడ్డి, కొత్త సురేందర్, దొంతి రెడ్డి రాకేశ్ రెడ్డి, ఇమ్మడి రాకేష్ యాదవ్, గట్ల శ్రీనివాస్ రెడ్డి, ఆవుల ప్రశాంత్ రెడ్డి, అన్నపురెడ్డి, ప్రమోద్ పగడాల ఓం ప్రకాశ్, ఒజ్జల కుమార్, రైస్ మిల్ అసోసియేషన్ అధ్యక్షులు కాట్రగడ్డ సతీష్ కుమార్, బాదం ప్రవీణ్, రామన్న, రాయపు రెడ్డి హరినాథం, వాసుదేవరెడ్డి, విజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# జోరుగా బిజేపీ సభ్యత్వ నమోదు

**గోవిందరావుపేట, ప్రభాతవార్త :**

మండలంలోని రంగాపూర్ గ్రామంలో శనివారం నాడు బీజేపీ పార్టీ జిల్లా కార్యదర్శి కొత్త సుధాకర్‌రెడ్డి, బీజేపీ పార్టీ జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి మెరుగు సత్యనారాయణ, ఓబీసీ సీనియర్ నాయకులు వలపదాసు రవిశంకర్‌లు పాల్గొని 76వ రంగాపూర్ బూత్ అధ్యక్షులు నానాజీ, నవీన్‌ల సమక్షంలో ఇంటింటికి వెళ్లి 52 మంది సభ్యత్వాలను నమోదు చేశామని సుధాకర్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేవించి సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలను రంగాపూర్ గ్రామ ప్రజలకు వివరించామని, భారత ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంలో భారతదేశం ప్రపంచంలో మూడవ ఆర్థిక శక్తిగా ఎదగడమే కాకుండా భారత దేశం ఐక్యరాజ్యసమితిలో శాశ్వత సభ్యత్వం పొందడమే లక్ష్యంగా ప్రతి భారతీయుడికి సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యంగా, ప్రతి గ్రామ పంచాయతీకి కేంద్రం నిధులు ప్రత్యక్షంగా వస్తున్నాయని, రేషన్ బియ్యం



కేంద్ర ప్రభుత్వం ప్రతి ఒక్కరికి నెలకు ఐదు కిలోల చొప్పున ఉచితంగా ఇస్తుందని అన్నారు. పీఎం కిసాన్ యోజన అర్హులైన రైతులందరికీ సంవత్సరానికి 6 వేలు ఇస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలకు ఆకర్షితులైన యూత్, వయోజనులు ఉత్సాహంతో భారతీయ జనతా పార్టీలో సభ్యత్వాన్ని స్వీకరించడానికి ముందుకు వస్తున్నారని, జోరుగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రజలందరూ స్వాగతిస్తున్నారని సుధాకర్‌రెడ్డి తెలిపారు.

# ఆరోగ్య కేంద్రంలో బతుకమ్మ సంబరాలు

**ప్రభాతవార్త ఎల్కతుర్తి:**

మండల కేంద్రంలో ఉన్న స్థానిక ఆరోగ్య కేంద్రంలో బతుకమ్మ సంబరాలు డాక్టర్ శ్రీనాథ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీదేవి, సీహెచ్ఓ రవీందర్, మండల సూపర్వైజర్, ఇన్చార్జి ఏఎన్ఎం ఎండి. శుక్ర, వివిధ గ్రామాల నుంచి వచ్చిన ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొని బతుకమ్మ సంబరాలను ఏర్పాటు చేసుకున్నారు.



# ములుగు వార్త

# కలెక్టరేట్‌లో వెంకటస్వామి జయంతి వేడుకలు

**ములుగు, అక్టోబర్ 5, ప్రభాతవార్త :**



ప్రభుత్వ ఆదేశాల మేరకు కలెక్టరేట్ కార్యాలయంలో అధికారికంగా కేంద్ర మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి జయంతి వేడుకలను కలెక్టర్ దివాకర టి.ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ సిహెచ్. మహేందర్ జీ, ఏఓ రాజ్ కుమార్, డిడబ్ల్యుఓ ఇంచార్జీ శిరీష, డిపిఆర్ఓ రఫిక్, కలెక్టరేట్ పర్యవేక్షకులు మహేష్ బాబు తదితరులు వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సుధీర్ఘ కాలం పాటు కేంద్ర మంత్రిగా పార్లమెంటు సభ్యునిగా ప్రాతినధ్యం వహించిన వెంకటస్వామి దళిత, బడుగు, బలహీన, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం విశేషంగా కృషి చేశారని కొనియాడారు.

# ఏయిడ్స్ పై గ్రామాల్లో అవగాహన కల్పించాలి

### డిఎంఅండ్‌హెచ్ఓ డా. అల్లెం అప్పయ్య

**ములుగు, అక్టోబర్ 5, ప్రభాతవార్త :** హెచ్ఐవి, ఏయిడ్స్ ఐఇసి క్యాంపియన్ యొక్క గోడ పత్రిక ఆవిష్కరణ మరియు సమీక్షా సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డిఎంఅండ్‌హెచ్ఓ డా. అల్లెం అప్పయ్య మాట్లాడుతూ హెచ్ఐవి, ఏయిడ్స్ పై గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన కోరారు. జిల్లా స్థాయిలో నిర్వహిస్తున్న కార్యక్రమాల గురించి సమీక్షిస్తూ, ఇటీవల ఆయుష్మాణ్ ఆరోగ్య మందిర్‌లో ఉన్న ఎంఎల్‌హెచ్‌పి లందరికి హెచ్ఐవి టెస్టింగ్ విధానంపై శిక్షణ ఇవ్వడం జరిగిందని, గ్రామీణ స్థాయిలో కూడా వారి సేవలు వినియోగించుకోవాలని తెలిపారు. ములుగు, ఏటూరునాగారం ఐసిటిసి సెంటర్ లలో హెచ్ఐవి పరీక్షలు విస్తృతంగా నిర్వహించాలని 95.95.95 వ్యూహంలో భాగంగా కొత్త పాజిటివ్ లను గుర్తించాలని అన్నారు. ఈ క్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ భవ్యశ్రీ, డిపిఎంఓ సాంబయ్య, దిశ క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ జ్యోతి, సిఎస్ఓ సారయ్య, డిఎండిఓ సాయి, ఐసిటిసి, పీపీటిసీటీసీ, డిఎస్ఆర్‌సి, ఎస్ఎస్‌కె, లింకర్ వర్కర్ స్కీం, మారి స్వచ్ఛంద సంస్థ కే ఎంపీ ప్లస్ నెట్ వర్క్ ఎస్వైఓ, వర్ద్ సంస్థలు అందరు పాల్గొన్నారు.

# దుర్గామాతకు ఘనంగా పూజలు

**హసన్ పర్తి, అక్టోబర్ 5, ప్రభాతవార్త:**



హసన్ పర్తి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన దుర్గామాతకు డివిజన్ ప్రజలు ఘనంగా పూజలు నిర్వహిస్తున్నారు. గాంధీ నగర్ సమీపంలో ఏర్పాటు చేసిన దుర్గామాతతో పాటు సెంట్ మేరీస్ స్కూల్ సమీపంలో ఏర్పాటు చేసిన దుర్గామాతకు, ఆదర్శనగర్ కాలనీలో ఏర్పాటు చేసిన దుర్గామాతకు, పెద్దమ్మ తల్లి ఆలయంలో వెలిసిన అమ్మవారికి, రేణుక ఎల్లమ్మ ఆలయంలో ఉన్న అమ్మవారికి అనునిత్యం పూజలు నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. డివిజన్ ప్రజలు అమ్మవారికి పూజలు నిర్వహించే ఆ దుర్గామాత ఆశీస్సులు పొందాలని వారు కోరుతున్నారు. తొమ్మిది రోజులపాటు ప్రజలు పూజలు అందుకోనున్న అమ్మవారు పదవరోజు నిమజ్జనం చేయడం జరుగుతుందని, కావున గ్రామ ప్రజలు అమ్మవారికి తమ కష్టాలను విన్నవించి, అమ్మవారి కృపను పొందాలని నిర్వాహక కమిటీ సభ్యులు తెలిపారు.

# ఎరువుల కేంద్రం అందుబాటులో లేక రైతులు అవస్థలు






సహకార సంఘం ఉన్నప్పటికీ తాడ్వాయికి వెళ్లాల్సిందే

మారుమూల గ్రామాల నుండి రావాలంటే ఇబ్బందులు

రైతుల మొర ఆలకించక ఇష్టారాజ్యంగా సహకార సంఘం నిర్వహణ

క్లస్టర్ల వారిగా కేంద్రాలు పెట్టకపోవడం నిర్లక్ష్యం

జిల్లా అధికారులు చర్యలు తీసుకొని రైతులకు అందుబాటులో ఉంచాలి

**తాడ్వాయి, అక్టోబర్ 05, ప్రభాతవార్త:** మండల పరిధిలోని గ్రామాలలో ప్రభుత్వం అందించే ఎరువుల కేంద్రాలు లేక రైతులు నానా అవస్థలు పడుతున్నారు. తాడ్వాయి, కాటాపురంలో సహకార సంఘం కేంద్రాలు ఉన్నాయి. తాడ్వాయిలో మాత్రమే ఎరువులు విక్రయిస్తున్నారు. కాటాపురంలో కేంద్రం ఏర్పాటు చేయకపోవడంలో ఆంతర్యమేమిటని రైతులు ప్రశ్నిస్తున్నారు. అధికారులు అనుమతులు ఇవ్వడంలేదని కుంటి సాకులు చెబుతూ తప్పించుకుంటున్నారనే విమర్శలు వస్తున్నాయి. ఇక్కడ ఎరువుల కేంద్రం పెట్టినట్లయితే ప్రైవేటు పర్టిలైజర్ ఎరువుల అమ్మకం దారులకు ఎదురు దెబ్బ తగులుతుంది. అందువల్లే సహకార సంఘం ఎరువుల కేంద్రం ఏర్పాటు చేయడం లేదని లోపాయికారిగా సంఘం పెద్దలు మెదులుతున్నారని కాటాపురం దాని చుట్టు ప్రక్కల గ్రామాల రైతులు ఆరోపిస్తున్నారు. కాటాపురంలో ఎరువుల కేంద్రం ఏర్పాటు చేస్తే తాడ్వాయి సంఘం నిర్వాహకులకు అధనపు బారం పడుతుందని భావించినట్లుంది. రైతులు పడే బాధలు పట్టించుకోవడం లేదంటున్నారు. రైతులు ఏ బాధలు పడితే తమకేంటి అనే చందంగా సంఘం పెద్దలు వ్యవహరిస్తున్నారు. గ్రామాలు దూరమైనప్పటికీ ఆటోలు, బొలోరో వాహనాలు, ట్రాక్టర్లు కిరాయికి తీసకొని తాడ్వాయికి వచ్చి ఎరువులు తీసుకెళ్లాల్సి వస్తుందని రైతులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. ఎరువులు తీసుకునేందుకు దబ్బులు లేక, అక్కడో ఇక్కడో వడ్డీలకో లేక సావకారి వ ద్దనో తీసుకుంటున్నామని రైతులు ఆరోపిస్తున్నారు. ఎరువుల బస్తాలు తెచ్చేందుకు వాహనాలు కిరాయికి తీసుకొని తాడ్వాయికి రావాల్సి వస్తుంది. మమ్ముల్ని ఎరువుల కోసం ఎన్నో ఇబ్బందులు పెడుతున్నారని మండల పరిధిలోని రైతులు ఆరోపిస్తున్నారు. తాడ్వాయి సంఘం నిర్వాహకులు రైతులకు అందుబాటులో ఉంచకుండా తాడ్వాయిలో ఉంచడం రైతులను ఇబ్బందులు పెట్టడ మేనని అంటున్నారు. సంఘం చైర్మన్ కూడా ఏమీ పట్టించుకోవడం లేదని రైతులు పలు గ్రామాల ప్రజా ప్రతినిధులు అంటున్నారు. దామరవాయి, బీరెల్లి, పంబాపురం, కాటాపురం, గంంగారం,భూపతిపురం గ్రామాలకు కాటాపురంలో కేంద్రం ఉంటే బాగుండేది. అదే విధంగా కాలువపల్లి, బయ్యక్కపేట,మేడారం, ఊరట్టం, కొత్తూరు, వెంగళాపురం, పడిగా పురం ఈ గ్రామాలకు నార్లాపురంలో కేంద్రం ఉన్నట్లయితే బావుండేది. చైర్మన్ పట్టించుకోకుండారైతులను ఇబ్బందులు పెట్టినట్లే అవుతుందని రైతులువాపోతున్నారు. ఇ ప్పటికైనా సంఘం పెద్దలు పట్టించుకొని రైతులకు అందుబాటులోని గ్రామాలలో ఎరువుల విక్రయ కేంద్రం ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

# అధ్వాన్నంగా మారిన జీసీసీ డిపోల నిర్వహణ...?





భవనాలు శిథిలావస్థకు చేరి వర్షానికి తడుస్తున్న సామాగ్రి

నిత్యావసర సరుకులు అమ్మకానికి లేక మూత పడిన డిపోలు

ఉన్నతాధికారులు డిపోలను పట్టించుకకనే ఈ వ్యవహారం

ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి దృష్టి పెట్టి డిపోల నిర్వహణ చక్క దిద్దాలి

**తాడ్వాయి, అక్టోబర్ 05, ప్రభాతవార్త:** ఏజెన్సీ గ్రామాల్లో నడుస్తున్న జీసీసీ డిపోల నిర్వహణ కుంటుపడిపోయింది. ఉన్నతాధికారుల నిర్లక్ష్యమే కారణమనే ఆరోపణలు వస్తున్నాయి. డిపోల పనితనం పట్టించు కున్నట్లయితే ప్రజలకు అందుబాటులో ఉండేది. డివిజన్ కేంద్రమైన ఏటూర్‌నాగారంలో పెద్ద కార్యాలయం ఉన్నప్పటికీ పై అధికారులు గ్రామాలను సందర్శించి డిపోలను తనిఖీ చేయడం లేదు. అంతే కాకుండా గతంలో అటవీ ఉత్పత్తులను సేకరించేవారు. రెండు సంవత్సరాలుగా అటవీ ఉత్పత్తుల సేకరణను తీసుకోక పోవడం వల్ల డిపోలు నిర్వహిస్తున్న సేల్స్ మెన్‌లకు ఎలాంటి పనులు లేక డిపోలు మూసి ఇళ్లకు వెళ్తున్నారు. ఉచిత బియ్యం వచ్చినప్పుడే డిపోలు తీస్తూ పేద ప్రజలకు సరఫరా చేస్తున్నారు. ఇదిలా ఉండగా, గిరిజనుల ఉపాధికి దోహదపడే అటవీ ఉత్పత్తుల సేకరణను కొనసాగించినట్లయితే వాటి ద్వారా గిరిజన కుటుంబాలకు ఆర్థిక వనరులు సమకూరేవి. ఇంటిళ్లపాదికి కావాల్సి న నిత్యవసర సరుకులను తెచ్చుకునేవారు. కానీ అటవీ ఉత్పత్తుల సేకరణను తీసుకోవడం నిలిపవేశారు. గిరిజన కేంద్రానికి పెద్ద అధికారులైన డివిజనల్ మేనేజర్, డిఎం ఇద్దరు అధికారులు డిపోల నిర్వహణ బాధ్యతలు తీసుకునేవారు. వీరు పట్టించుకోకపోవడం మూలంగా డిపోలన్నీ కొద్ది రోజుల వరకే పని చేసి మిగతా రోజులలో పని చేయడం లేదు. దీని మూలంగా గ్రామాల్లోని ఆదివాసీ ప్రజలకు జీవనోపాధి కోల్పోయి సమస్యలతో సతమత మవుతున్నారు. ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి దృష్టి పెట్టి డిపోలను సందర్శించినట్లయితే జిసిసి నిర్వహణ ఏ విధంగా ఉందో తెలుస్తుందంటున్నారు.

## కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయాలి

*హసన్ పర్తి, అక్టోబర్ 5, ప్రభాతవార్త:*

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆదేశాల ప్రకారం ఈనెల 9వ తారీఖున తలపెట్టిన కలెక్టరేట్‌ల ముట్టడిని విజయవంతం చేయాలని ఎంఎస్పి జిల్లా అద్యక్షుడు బండారు సురేంద్ర మాదిగ పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో ఎంఎస్పి, జిల్లా ఉపాధ్యక్షుడు రాజారపు బిక్షపతి మాదిగ అధ్యక్షతన జరిగిన వామపక్షాల ముఖ్య కార్యకర్తల సమావేశంలో సురేంద్ర మాదిగ మాట్లాడుతూ.. ప్రభుత్వం చేపట్టే ఉద్యోగ నియామకాలన్నీ ఎమ్మార్పీఎస్ సాధించిన వర్గీకరణ అమలు జరిగిన తర్వాత చేపట్టాలని కోరుతూ తలపెట్టిన కలెక్టరేట్ ముట్టడిని



విజయవంతం చేయాలని మరోసారి కోరారు. సమావేశంలో ఎంఎస్పీ రాష్ట్ర నాయకులు ఆరెపల్లి పవన్ మాదిగ, మట్టెడ సాంబయ్య, మండల కన్వీనర్ నందిపాక అరవింద్, మట్టడ ప్రేమ్ రాజ్, కోర్నెల్ తదితరులు పాల్గొన్నారు.




## జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్

ప్రారంభించిన సీఐ శ్రీనివాస్



**ఏటూర్‌నాగారం, అక్టోబర్ 05, ప్రభాతవార్త:** స్థానిక జెడ్పిహెచ్ఎస్ పాఠశాల క్రీడా మైదానంలో హోప్ స్వచ్ఛంద సంస్థ వారి ఆధ్వర్యంలో ములుగు జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఏటూర్‌నాగారం సిఐ శ్రీనివాస్ హాజరై క్రీడలను ( పారంభించి క్రీడా కారులతో క్రికెట్ ఆడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు ఎంతో మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, హోప్ సచ్ఛంధ సంస్థ ఈ కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయమని మునుముందు మరిన్నో సేవా కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. అనంతరం హోప్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు మాట్లాడుతూ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌లో మొత్తం 38 జట్లు పాల్గొన్నాయని విజేతలుగా నిలిచిన వారికి మొదటి బహుమతిగా రూ.30 వేలు కప్పు, రెండవ బహుమతి రూ.15 వేలు, కప్, మూడవ బహుతిగా రూ.5వేలు కప్పు అంద జేయడం జరుగుతుందని, ఈ క్రీడలు 10 రోజుల పాటు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హోప్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు ఎస్‌డి. ఖలీద్, ఎస్ఐ తాజుద్దీన్, మంగపేట ఎస్ఐ టివిఆర్. సూరి, జిల్లా మైనార్టీ అధ్యక్షులు అయూబ్‌ఖాన్, జిల్లా మాజీ కో ఆప్షన్ సభ్యురాలు వలియాబీ సలీం, హోప్ ప్రధాన కార్యదర్శి ఫయాజ్, ఉపాధ్యక్షులు మిన్‌హాజ్ ,సభ్యులు ప్రశాంత్, రవితేజ,రియాజ్, అన్వర్, ఇర్ఫార్, షారూక్, తరుణ్, వాహిద్, సుమన్, ముస్తాఫా, కాంగ్రెస్ నాయకులు, క్రీడా కారులు పాల్గొన్నారు.

## అన్నపూర్ణాదేవి అవతారంలో దర్శమిచ్చిన దుర్గా మాత

**108 నైవేధ్యాలతో విశేష పూజలు**



**ఏటూర్‌నాగారం, అక్టోబర్ 05, ప్రభాతవార్త:** శ్రీ దేవి శరన్నవరాత్రుల ఉత్స వాల్లో భాగంగా మూడవ రోజు దుర్గా మాత అన్నపూర్ణాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. మండల కేంద్రంలోని శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి ఆలయ నిర్మాణ ప్రాంగంలో ఉత్స వ కమిటీ ఆధ్వర్యంలో సర్వాంగ సుందరంగా విద్యుత్ దీపాల కాంతులతో అంగరంగ వైభవంగా దేవి శరన్నవ రాత్రులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా శనివారం ఉదయం అమ్మవారిని అర్చకులు ఎల్లప్రగడ రాధా కృష్ణశర్మ అమ్మవారిని అన్నపూర్ణా దేవిగా ప్రత్యేక అలంకరణ గావించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా అన్నపూర్ణ దేవికి అర్చకులు రాధాకృష్ణశర్మ శాస్త్రోకంగా విశేష పూజలు నిర్వహిోంచి భక్త జన సమూహం నడుమ భవానీ మాలాధారణ స్వాముల శరణఘోష నడుమ అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు. కన్నుల పండుగగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి భక్త జనం పోటెత్తింది. భక్తులు అన్నపూర్ణ దేవిని దర్శించుకొని కోరిన కోర్కెలు నెరవేర్చాలని ప్రార్థించారు. అనంతరం అర్చకులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. 9 రోజుల పాటు నియమ నిష్టలతో ఉంటూ అమ్మవారికి పూజలు చేసినట్లయితే కోరిన కోర్కెలునెరవేరుతాయని భక్తులు ప్రగాఢ విశ్వాసం. ఈ కార్యక్రమంలో ఉత్స వ కమిటీ సభ్యులు ముక్కెర భిక్షపతి, నూకా ప్రభాకర్, చెల్పూరి రామనాథం, గంజి రమేష్, పర్వతాల సతీష్, భవానీ మాలాదారణ స్వాములు, భక్త జనం పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఆసుపత్రులకు జబ్బు చేసింది

**బయ్యారం,అక్టోబర్5,ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బయ్యారం మండలంలో రోగులకు సకాలంలో వైద్యసేవలు అందించడంలో జిల్లా వైద్యాధికారుల నిర్లక్ష్యంతో ఆసుపత్రికి వచ్చే రోగులకు సేవలు అందని ద్రాక్షలా మారాయి. కోట్ల రూపాయలు వెచ్చించి ఆసుపత్రులు నిర్మించి సరైన వైద్య సిబ్బంది లేకుండా రోగులకు సేవలు ఎలా అందుతాయో వైద్యులే తెలుపాలి. వివరాల్లోకి వెళితే బయ్యారం మండలంలో ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు నెలకొల్పారు. వాటిలో బయ్యారం, కొత్తపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలున్నాయి. 2016లో అప్పటి జిల్లా కలెక్టర్ ప్రీతిమీనా కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు బయ్యారంలో మోడల్ ఆసుపత్రిని ఎంపిక చేసి రూ.18లక్షల నిదులు మంజూరు చేసి 15పడకల ఆసుపత్రిగా 24గంటలు రోగులకు సేవలందించేందుకు ఇద్దరు డాక్టర్లతో పాటు ఇతర సిబ్బందిని నియమించి సేవలందించారు. కొత్తపేట జిపిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం 12గంటలు సేవలందిస్తూ 6పడకల ఆసుపత్రిగా సేవలందించారు. నేడు బయ్యారం మోడల్ ఆసుపత్రిలో తగిన వైద్య సిబ్బంది లేకుండా రోగులను వెక్కిరిస్తుండడంతో వారు ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నారు. దీంతో గతంలో రోజుకు 60నుండి80 వచ్చే ఓపి నేడు 10 నుండి 15కు రావడం కూడా గగనమైంది. జిల్లా వైద్యాధికారుల తీరుతో ఆసుపత్రులకు జబ్బుచేసిందని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఆసుపత్రిలో వైద్యుడు రోగులకు వారి వ్యాదులకు పరీక్షలు నిర్వహించాలంటే ప్రధాన భూమిక పోషించేది ల్యాబ్‌టెక్నిషియన్. అతను వైద్య పరీక్షలు నిర్వహించి రిపోర్టు ఇస్తే దాన్ని చూసిన వైద్యుడు మందులు రాస్తే ఫార్మాసిస్ట్ మందులు అందజేయాలి. ఇతర సేవలకై సూపర్‌వైజర్, నర్సులు, సినియర్, జూనియర్ అసిస్టెంట్‌లు ఉండాలి కాని వీరు ఎవరు లేకుండా ఆసుపత్రిలో వైద్య సేవలు ఎలా అందుతాయో వైద్యశాఖకే తెలియాలి. బయ్యారం ఆసుపత్రిలో ఇద్దరు డాక్టర్‌లకు గాను ఒక్కరే పనిచేస్తున్నారు. నలుగురు స్టాఫ్ నర్సులకు గాను ఒక్కరే విధులు నిర్వహిస్తున్నారు. ల్యాబ్ టెక్నిషియన్, జూనియర్, సినియర్ అసిస్టెంట్‌లు, సూపర్‌వైజర్‌లు లేకపోవడం గమనార్హం.

**స్థానికుడు:బైరి వీరభద్రం**
బయ్యారం ప్రభుత్వ ఆసుపత్రిలో ఎలాంటి వైద్య పరీక్షలు చేయడంలేదు. డాక్టర్ రోగులందరికి ఒకే రకమైన మందు బిళ్లలు ఇస్తున్నారు. పరీక్షలు చేయకుండానే మందులు ఇస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో సరైన వైద్యం అందకపోవడంతో ప్రైవేట్ ఆసుపత్రిని ఆశ్రయించాల్సి వచ్చిందని తద్వారా వేలల్లో డబ్బులు ఖర్చు అయ్యాయని మాలాంటి పేదవారికి ఇది చాలా ఇబ్బంది అన్నారు.



## రోగులకు వైద్యం ఎలా..!
## ఆసుపత్రిలో సిబ్బంది లేక రోగుల ఆపసోపాలు
## మండలంలో పేదలకు వైద్యో నారాయణ

**డాక్టర్ సాగర్ వివరణ:**
ఆసుపత్రిలో సరైన ఆరోగ్య సిబ్బంది లేకపోవడంతో అన్ని తానై చూసుకోవాల్సిన దుస్థితి ఉందన్నారు. సిబ్బంది కొరతపై డియంహెచ్‌వో, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఇప్పటికైనా ప్రజల ఆరోగ్యంపై దృష్టిసారించాలని పలువురు వేడుకుంటున్నారు.



# రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైన విజడమ్ హై స్కూల్ విద్యార్థిని



**నర్సంపేట, అక్టోబర్ 5, ప్రభాతవార్త**
వరంగల్‌లోని పైడిపల్లి గవర్నమెంట్ హైస్కూల్‌లో నిర్వహించిన అండర్-17 ఎస్‌జిఎఫ్‌ఐ జిల్లా స్థాయి హ్యాండ్ బాల్ పోటీలలో విజ్‌డమ్ హైస్కూల్ విద్యార్థిని పాల్గొని మంచి ఆట నైపుణ్యాన్ని కనబరిచినందుకు ఈ నెల 6వరకు గవర్నమెంట్ పాఠశాల కోస్గి నారాయణపేట జిల్లాలో జరుగు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఎస్‌జిఎఫ్‌ఐ జిల్లా సెక్రటరీ సారంగపాణి మరియు హ్యాండ్ బాల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ గ్రేస్ మేడం తెలిపినారు.ఈ పోటీలలో తమ పాఠశాలకు చెందిన 9వ తరగతికి చెందిన ఏ.చందన పాల్గొనన్నునట్లు పాఠశాల డైరెక్టర్ జావేద్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ క్రీడాకారిణి రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచి జాతీయ స్థాయికి ఎంపికై నర్సంపేట ప్రతిష్టను ఇనుమడింపజేయాలని పాఠశాల కరస్పాండెంట్ జహంగీర్ తెలిపారు.రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థిని అకాడమిక్ అడ్వైజర్ నాజియా ఇక్బాల్, పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రకాష్, ప్రీ స్కూల్ ప్రిన్సిపాల్ ఫహీం సుల్తానా, కోచ్ ప్రశాంత్ కుమార్, పీఈటిలు రియాజ్, రాజేష్, పృథ్వీ, ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఎరువుల దుకాణాలు తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయాధికారి



**గూడూరు, ప్రభాతవార్త:**
మండలంలోని పలు ఎరువుల దుకాణాలను జిల్లా వ్యవసాయాధికారి విజయనిర్మల శనివారం ఆకస్మికంగా తనిఖీ చేసారు. మండల కేంద్రంలోని దుకాణాలతో పాటు మండలంలోని తీగలవేణి, బొద్దుగొండ గ్రామాలలో నిర్వహిస్తున్న ఎరువుల దుకాణాలను కూడా డిఎఓ తనిఖీ చేసారు. ఈ సందర్భంగా ఆయా దుకాణాల్లో నిర్వహిస్తున్న స్టాకు రిజిష్టర్లను, అందుబాటులో ఉన్న ఎరువులు, పురుగుమందులు, విత్తనాల స్టాకును పరిశీలించారు. ఈ క్రమంలో దుకాణాల యజమానులకు పలు సూచనలు జారీ చేసారు. ఈ పాస్ ద్వారానే నాణ్యమైన ఎరువులు విక్రయించాలని, స్టాకు రిజిష్టర్లలో సరుకుల వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు. డిఎఓ వెంట స్థానిక వ్యవసాయాధికారి అబ్దుల్ మాలిక్ పాల్గొన్నారు.

# ఆశ తీరకనే ఆకాశానికి ఎగసిన రాజకీయ ధృవతార

## ముగిసిన నరేష్‌రెడ్డి ప్రస్థానం
## రాజకీయ ప్రముఖుల దిగ్భ్రాంతి
## శోకసంద్రంలో అభిమానులు
## డోర్నకల్ నియోజకవర్గంలో నరేష్‌రెడ్డికి చెరగని ముద్ర
## పార్టీలకతీతంగా ప్రజాధారణ పొందిన డైనమిక్ లీడర్
## నివాళులు అర్పించిన రాష్ట్ర మంత్రి పొంగులేటి



**మరిపెడ,అక్టోబర్5,ప్రభాతవార్త:**
కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, స్నేహ యూత్ వ్యవస్థాపక అధ్యక్షుడు నూకల నరేష్ రెడ్డి 1951లో నూకల రఘునాథరెడ్డి-మనోరమ దంపతులకు జన్మించాడు. రాజీనమ్మను వివాహం చేసుకోగా వారికి నిరోద్‌రెడ్డి, అభినవరెడ్డి ఇద్దరు కుమారులు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షతో 2010లో కేసిఆర్‌తో కలసి తన ప్రయాణాన్ని కొనసాగించారు. మారుతున్న రాజకీయ పరిణామాల దృష్ట్యా గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మరిపెడ మండలంలోని పురుషోత్తమాయగూడెంలో సుమారు 300ఎకరాల వ్యవసాయ క్షేత్రం ఉంది. తన వ్యవసాయ క్షేత్రానికి ఏరువాక అని పేరు పెట్టాడు. 1994లో ఎమ్మెల్యేగా టికెట్ రాకపోవడంతో ఇండిపెండెంట్‌గా రెడ్యానాయక్‌పై పోటిచేసి ఓటమి పాలైయ్యారు. 1999లో టిడిపి తరుపున పోటీచేసి రెడ్యానాయక్ చేతిలో పరాజయం పాలైయ్యారు. వర్ధన్నపేట నియోజకవర్గంలోని రాయపర్తి మండలం జెడ్పిటిసిగా 2000 సంవత్సరం నుండి 2005సంవత్సరం వరకు పదవిలో ఉన్నారు. 2010లో మాజీ సిఎం కేసిఆర్ సమక్షంలో టిఆర్‌ఎస్‌లో చేరి క్రియాశీలక పాత్ర పోషించారు. ఖమ్మం జిల్లా టిఆర్‌ఎస్ ఇంచార్జ్‌గా విధులు నిర్వహించారు. రాజకీయంలో గెలుపు ఓటములు ఏవిదంగా ఉన్నప్పటికీ రాజకీయ చాణిక్యునిగా పేరు సంపాదించాడు. గత నాలుగు రోజుల కిందట గుండెపోటుకు గురై హైద్రాబాద్‌లోని స్టార్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందాడు. శనివారం పురుషోత్తమాయగూడెంలోని తన వ్యవసాయ క్షేత్రంలో అంత్యక్రియలు నిర్వహించారు. వీరి మృతిని ఇటు గ్రామప్రజలతో పాటు రాజకీయ ప్రముఖులు జీర్ణించుకోలేక పోతున్నారు. వీరి పార్థివదేహానికి ఎంపి పోరిక బలరాంనాయక్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రామచంద్రునాయక్, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్, మాజీ ఎంపి కవిత, మాజీ స్పకర్ మధుసూదనాచారి, మాజీ వరంగల్ ఎంపి సురేందర్‌రెడ్డి, ఖమ్మం ఎంపి రఘురాంరెడ్డి, జనగాం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి, పోచంపల్లి శ్రీనివాస్, మాజి ఎమ్మెల్యే రెడ్యానాయక్, వాసుదేవరెడ్డి, నవీన్‌రావు, మహేందర్‌రెడ్డి, అచ్యుతరావు, మాజి జెడ్పిటిసిలు, ఎంపిపిలు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అంతిమ సంస్కారంలో పార్టీ నాయకులు, అభిమానులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# సామూహిక మహాన్యాసపూర్వక రుద్రాభిషేకం

**కేసముద్రం, అక్టోబర్ 5, ప్రభాతవార్త**
కేసముద్రంలోని ఆర్యవైశ్య భవనంలో నిర్వహిస్తున్న పంచదశ వార్షిక దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శనివారం మూడవరోజు అమ్మవారిని కాత్యాయని దేవి రూపంలో అలంకరించి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య భవన్‌లోని మండపంలో సామూహిక మహాన్యాసపూర్వ శతాధిక రుద్రాభిషేకం ఘనంగా నిర్వహించారు. ఇందులో 96 రకాల ఔషది పత్రి, రకరకాల పండ్ల రసాలు, సుగంధ ద్రవ్యాలతో భక్తులు అభిషేకం నిర్వహించారు. వంద మంది దంపతులు ఈ రుద్రాభిషేకం వేడుకల్లో పాల్గొన్నారు. శ్రీమాతా వెల్ఫేర్ అసోసియేషన్ సహకారంతో శ్రీవాసవి మిత్రమండలి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించగా ఈ వేడుకలో సామ ప్రసాద్, తాటికొండ సాగర్, మాలె రవి, వోమ సంతోష్, లెంకపల్లి సంతోష్, భోగోజు నాగేశ్వరాచారి, వేణుగోపాలాచారి, శ్రీకాంత్, ప్రకాష్, శ్రీనివాస్,శ్రీరాంచంద్రన్,ప్రభుకిరణ్,కిరణ్,భాస్కర్,సతీష్,శేఖర్ పాల్గొన్నారు.



# అర్హులైన ప్రతీ టీచర్ ఓటరుగా నమోదు చేసుకోవాలి

## కలెక్టరేట్‌లో మూడు ఓటరునమోదు కేంద్రాల ఏర్పాటు
## జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా

**జనగామ టౌన్, అక్టోబరు 5 ప్రభాతవార్త :**
భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అర్హత కలిగిన ఉపాధ్యాయుల కోసం జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలో మూడు ఓటరు నమోదు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు జిల్లాఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈసందర్భంగా విద్యాశాఖాధికారి కార్యాలయం, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (ఎల్‌ఏ, ఆర్‌ఆర్, యూనిట్ 1), మీడియాకేంద్రం (ఐడీఓసి)



లో అర్హత కలిగిన అందరు ఉపాధ్యాయ ఓటర్లు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు. అలాగే జిల్లాలో ఉపాధ్యాయులందరూ వందశాతం ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీవో కార్యాలయాలు, తహసీల్దార్ కార్యాలయాలు, ఎంపీడీవో కార్యాలయాలు, ఎంఈవో కార్యాలయాల్లో కూడా ఓటరు నమోదు కేంద్రాలను ఏర్పాటు చేశామని, ఆయా మండలాల పరిధిలో అర్హత కలిగిన ఉపాధ్యాయులు ఈ ఓటరు నమోదు కేంద్రాల సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# తోట మైదానంలో రావణాసుర వధకు ఏర్పాట్లు



**పోచమ్మమైదాన్ కార్పొరేషన్, ప్రభాతవార్త**

వరంగల్ నగరంలోని 22వ డివిజన్ కొత్తవాడ తోటమైదానంలో శ్రీభద్రకాళజ సద్దుల బతుకమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో రావణాసురుని వధ కార్యక్రమం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. దీనిలో భాగంగా శనివారం రావణాసుర ప్రతిమల స్థలం వద్ద స్థానిక కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అందరం కలిసి కట్టుగా కృషి చేస్తున్నామని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సీనియర్ నాయకులు సిరబోయిన రాజు, ఉపాధ్యక్షులు నీలం రాజ్‌కిశోర్, ప్రధాన కార్యదర్శి కొక్కుల సతీష్, చిప్ప వెంకటేశ్వర్లు, గుల్లపెల్లి అరుణ్, బొల్లు సతీష్, నంబి మురళీ, పాపరాల రాము, సిరబోయిన శంకర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.




# నరగంలో పరిశ్రమల అభివృద్ధికి చర్యలు

## కుడా వైస్ చైర్మన్ డా.అశ్విని తానాజీ వాకడే

## క్షేత్రస్థాయిలో అనుమతుల మంజూరుకు పరిశీలన

**పోచమ్మమైదాన్ కార్పొరేషన్, అక్టోబర్ 05, ప్రభాతవార్త**

గ్రేటర్ వరంగల్ నగరంలో పరిశ్రమల అభివృద్ధికి కుడా (కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ) చర్యలు చేపట్టనున్నట్టు కుడా వైస్ చైర్మన్, బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే తెలిపారు. శనివారం కుడా పరిధిలోని కొత్తపేట ప్రాంతంలో ఇండస్ట్రియల్ జోన్‌లో డెవపల్‌మెంట్ కోసం అనుమతుల జారీ కోసం వైస్‌ఛైర్మన్ క్షేత్రస్థాయిలో పర్యటించి అందుకు గల అవకాశాలను పరిశీలించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఓ అజిత్ రెడ్డి, ఏపిఓ రామారావు, జెపిఓ శంకర్ తదితరులు పాల్గొన్నారు.





# ఉపాధిహామి పనుల్లో చేతివాటం

## మండలంలో రూ.6,76,475 మాయం.. రికవరికి ఆదేశాలు జారీ

**చిన్నగూడూరు,అక్టోబర్5,ప్రభాతవార్త**

మండలంలోని పలు గ్రామపంచాయతీల్లో ఇటీవల జరిగిన ఉపాధిహామి పనుల్లో గందరగోళం నెలకొంది. ఒకరి పేరుకు బదులుగా మరోక పేరుతో డబ్బులు మాయం చేశారు. గత వారం రోజులుగా సోషల్ ఆడిట్ బృందాలు గ్రామాల్లో సర్వే నిర్వహించారు. శనివారం మండలకేంద్రంలో డిఆర్‌డివో శాంతకుమారి ఆధ్వర్యంలో జరిగిన మండలస్థాయి ఆడిట్‌లో అవినీతి బయటపడింది. జాబ్‌కార్డులు ఇవ్వాలంటే ఎఫ్ఏ, టిఎలకు డబ్బులు చెల్లించాల్సి వస్తుందని ఉపాది కూలీలు ఆరోపించారు. అదేవిధంగా పనికి రాని వారి పేర్లను కూడా నమోదు చేసి వారికి డబ్బులు చెల్లిస్తున్నారని అధికారికి తెలిపారు. గ్రామాల్లో నర్సరీల పేరు చెబుతూ లేనివారి పేర్లను నమోదుచేసి లక్షల్లో నగదును మాయం చేశారు. మండలంలోని ఉగ్గంపల్లి గ్రామంలో సోషల్ ఆడిట్ సభ్యులు రాత్రి సమయంలో దొంగసందకాలు పెట్టించడంతో మాజీ సర్పంచ్ మంజుల సభ్యులను నిలదీయగా సమావేశంలో కొద్దిసేపు ఘర్షణ వాతావరణం నెలకొంది. కాగా మండలంలోని విస్సంపల్లిలో 1,64,266, ఉగ్గంపల్లిలో 51,956, జయ్యారంలో 1,55,621, గుండంరాజుపల్లిలో 106579, పగిడిపల్లిలో 2,1771, మన్నెగూడెం 20846, మేగ్యతండా 4వేలు, మంగోలిగూడెం 50166, తుమ్మల చెరువు తండా 35,599, చిన్నగూడూరులో 65671 రూపాయలు అవినీతి జరిగిందని సంబందిత ఎఫ్ఏలు, కార్యదర్శులు, టిఎలను బాధ్యులుగా చేస్తూ ఏపిడి రికవరికి ఆదేశించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబుడ్స్‌మెన్ ఆదాం, ఎంపిడివో రామారావు, సిబ్బంది నరేష్, కార్యదర్శులు, టిఎలు, ఎఫ్.ఎలు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న ఏకలవ్య స్థల వివాదం

## శిలాఫలకం, రేకుల పందిరి కూల్చివేత

## మాభూమి మాకు అప్పగించాలంటున్న భాధితులు




**గూడూరు, అక్టోబర్ 5, ప్రభాతవార్త**

పట్టణంలోని చంద్రుగూడెం ప్రాంతంలో ఏకలవ్య పాఠశాల భవన సముదాయ నిర్మాణం కొరకు కేటాయించిన స్థలానికి సంబంధించి ఏర్పడిన వివాదం ఇంకా కొనసాగుతూనే ఉంది. ఆ భూమి తమ ఆధీనంలో గత అనేక సంవత్సరాలుగా ఉందని, దానిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోకుండా తమకు న్యాయం చేయాలని గిరిజన కుటుంబాల వారు కోర్టును ఆశ్రయించారు. అయితే గత సంవత్సరమే రెవెన్యూ అధికారులు 298/1 సర్వే నంబర్‌లో ఉన్న ఈ భూమిని ఏకలవ్య భవన సముదాయం కొరకు నిర్మాణ భాధ్యత చేపట్టిన కన్‌స్ట్రక్షన్ కంపెనీకి అప్పగించగా అప్పటి ప్రజాప్రతినిధులు శంకుస్థాపన కూడా చేసారు. ఆ సమయంలో కూడా బాధితులు ప్రజాప్రతినిధులు, అధికారులతో వాగ్వివాదానికి దిగి ఆందోళన వ్యక్తం చేసారు. అధికారుల ఆదేశాల మేరకు పోలీసు బందోబస్తు మధ్య ఆరు మాసాల క్రితం కన్‌స్ట్రక్షన్ కంపెనీ ప్రాథమిక పనులను ప్రారంభించింది. దీంతో బాధితులు మళ్లీ కోర్టును ఆశ్రయించడంతో కోర్టు ఆదేశాల మేరకు తదుపరి చర్యలకు అధికారులు ఉపక్రమించగా కన్‌స్ట్రక్షన్ కంపెనీ వారు తమ పనులను నిలిపివేసారు. కాగా తమ భూముల నుండి కన్‌స్ట్రక్షన్ కంపెనీ వారు ఖాళీ చేసి వెళ్లిపోవాలని డిమాండ్ చేస్తూ వస్తున్న బాధితులు శనివారం ఆ స్థలంలోని శంకుస్థాపన శిలాఫలకాన్ని కూల్చివేసే ప్రయత్నం చేసారు. దాని సమీపంలోనే ఉన్న ఓ రేకుల పందిరిని పడేసారు. దీనిపై సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని బాధితులను అడ్డుకొని కౌన్సిలింగ్ ఇచ్చి వారికి నచ్చజెప్పే ప్రయత్నం చేసారు. కాగా 298/1 సర్వే నంబర్‌లోనే ఉన్న వేరే స్థలాన్ని ఏకలవ్య భవన సముదాయం కొరకు కేటాయించాల్సి ఉండగా అలా చేయకుండా అధికారులు తమ భూములను స్వాధీనం చేసుకున్నారని, అందుకే తాము న్యాయ పోరాటం చేస్తున్నామని బాధిత గిరిజన కుటుంబాలకు చెందిన వారు తమ సమాధానంగా చెప్పారు. ఇదిలా ఉండగా కోర్టు ఆదేశాల మేరకు తాము పక్షం రోజుల క్రితమే పనులు నిలిపివేసామని, కోర్టు ద్వారా తదుపరి ఉత్తర్వులు ఎలా వెలువడినా అందకు తగినట్టుగా తాము వ్యవహరిస్తామని కన్‌స్ట్రక్షన్ కంపెనీకి చెందిన ఓ ప్రతినిధి తెలిపారు.

# గ్రామాల్లో పెరుగుతున్న కోతుల బెడద

## గ్రామాల్లో ఉపయోగపడని మంకీ ఫుడ్ కోర్టులు

## జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని వేడుకుంటున్న ప్రజలు



**నడికూడ,ప్రభాతవార్త:**

గ్రామాల్లో కోతుల బెడద విపరీతంగా ఉంది.దారిలో పోయే వారిపై దాడి చేస్తూ గాయపరుస్తున్నాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.కోతుల బెడదను నివారించాలని అధికారులను ప్రజలు వేడుకున్నప్పటికీ పటినంచుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.గ్రామాల్లో పాలకవర్గం ఉంటే సర్పంచ్‌లు శ్రద్ద తీసుకొని కోతుల బెడదను నివారించడానికి ఏవైనా ప్రయత్నాలు చేసేవారు. కాని ప్రజలను పట్టించుకునే వారు లేరని ఆవేదన చెందుతున్నారు. కోతులు జనావాసాల్లోకి చేరి గ్రామాల్లో ఉండే పండ్ల చెట్లపై, ఇండ్లపైకి చేరి పెంకుటిల్లు అయితే గూనపెంకులను పగులగొడుతున్నాయంటూ ఆవేదన చెందుతున్నారు.ఇంట్లోకి కూడా దూరుతున్నాయి. కోతుల బెడదను నివారించడం కోసం గత ప్రభుత్వంలో ప్రతీ గ్రామంలో మంకీ ఫుడ్ కోర్టు ఏర్పాటు చేసి అందులో వాటికి సీజనల్ ఫ్రూట్స్ అందుబాటులో ఉండేలా పండ్ల చెట్లను పెంచడం జరిగింది కాని అవి నిర్వహణ లేక మండలంలోని ఏ గ్రామంలో కూడా వినియోగంలో ఉన్నట్టుగా కనిపించడం లేదు. లక్షలు వెచ్చించి ఏర్పాటు చేసిన మంకీ ఫుడ్ కోర్టు ఉపయోగకరంగా లేకపోవడంతో ప్రజాధనం వృదా అయిందని పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గ్రామాల్లో కోతుల బెడద లేకుండా ఉన్నతాధికారులు చర్యలు చేపట్టాలని అలాగే ఎమ్మెల్యే కూడా దృష్టి పెట్టాలని ప్రజలు వేడుకుంటున్నారు.

# రైలు బండి వస్తేనే వారొస్తారు..

మొదటిపేజీ తరువాయి

పాటించాలని అధికారులను ఆదేశించారు. అయినా సాక్షాత్తు రాష్ట్ర మంత్రి మాటను కూడా భేకాతర్ చేస్తున్నారు. కేవలం ఎన్‌హెచ్ఎం కాంట్రాక్ట్ ఉద్యోగులు ఉద్యోగ భద్రత లేని కారణంగా భయంతో వారు మాత్రమే సమయపాలన పాటిస్తున్నారు. వివిధ హోదాల్లో ఉన్న రెగ్యులర్ ఉద్యోగులు వరంగల్, ఖమ్మం నుండి రైలులో అప్ అండ్ డౌన్ చేస్తూ సమయపాలన పాటించడంలేదని పలువురు ఆరోపిస్తున్నారు. కలెక్టరేట్‌లోని వైద్యఆరోగ్యశాఖలో శనివారం ఉదయం 11గంటలు అయినా ఖాళీ కుర్చీలే దర్శనమిచ్చాయి. సుదూర ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను అధికారులకు విన్నవించుకుందామంటే వారు దొరుకరు. ఉదయం 10గంటలకు వచ్చిన ప్రజలు అధికారిని కలువాలంటే కనీసం రెండు గంటలైనా వేచి చూడాల్సి వస్తుందని వారు ఆరోపిస్తున్నారు. తీరా వచ్చి ఫైల్స్ కదిలించి పనులు మొదలుపెట్టేలోపే మధ్యాహ్నం భోజన విరామం అవుతుంది.

తిరిగి భోజన విరామం అనంతరం ఒక గంట పనిచేసి వెంటనే సమయం కాకముందే 5గంటల వరకు ఉండాల్సిన ఉద్యోగులు గంట ముందుగానే రైలు వెళ్లిపోతుందేమోనని ముందు వెళ్లడంతో దూరప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలు పరిష్కారం కాక తిరిగి మరో రోజు రావడం జరుగుతుందని ఇలా ఒక పని కోసం రెండు,మూడు రో జులు తిరుగాల్సి వస్తుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. సమయంతో పాటు డబ్బులు వృదా అవుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే లోకల్ లో ఉంటున్న ఆఫీసర్(సబ్) అని చెప్పుకునే అధికారి కూడా సమయ పాలన పాటించకుండా ఇష్టానురీతిలో వ్యవహరిస్తున్నారని ప్రజలు అంటున్నారు. జిల్లా అధికారి స్పందించి అధికారులందరు ప్రజలకు అందుబాటులో ఉండేలా చూడాలని పలువురు కోరుతున్నారు.

# విశ్రాంత ఉపాధ్యాయులు మహమ్మద్ గౌస్ మోహియుద్దీన్ మృతి

**జనగామ టౌన్, అక్టోబరు 5 ప్రభాతవార్త :** జనగామ పట్టణ ప్రముఖులు విశ్రాంత ఉపాధ్యాయులు, లయన్స్‌క్లబ్ జనగామ ఆబాద్ చార్టర్ సభ్యుడు, పూర్వ రీజియన్ చైర్మన్ లయన్ మహమ్మద్ గౌస్ మోహియుద్దీన్ (72) మృతిచెందారు. కొద్దిరోజులుగా అస్వస్థతతో ఉన్న గౌస్ మోహియుద్దీన్ శనివారం తెల్లవారుజామున హైదరాబాద్ ఆస్పత్రిలో తుదిశ్వాస విడిచారు. వారి పార్థివదేహాంను జనగామ బాలాజీ నగర్‌లోని వారి స్వగృహానికి తీసుకరాగా బంధుమిత్రులు, స్నేహితులు అంతిమంగా సందర్శించి నివాళులర్పించారు. కాగా, ప్రస్తుతం గౌస్ మోహియుద్దీన్ ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జనగామ మేనేజింగ్ కమిటీ సభ్యునిగా కొనసాగుతున్నారు. ఇవాన్ డగ్లస్ ఎయిడెడ్ పాఠశాలలో హిందీ పండిట్‌గా పనిచేసి ముందస్తు పదవీ విరమణ చేసిన గౌస్ మోహియుద్దీన్ పట్టణంలో రెండు దశాబ్దాల క్రితం చైతన్య జూనియర్ కళాశాల స్థాపించి విద్యారంగంలో సేవచేశారు. గౌస్ మోహియుద్దీన్‌కు భార్య ఖమరున్నీసా, కుమారులు మహమ్మద్ గయాస్, ఆవేస్, సజ్జాద్, కుమార్తెలు ఫరహత్, డా.మున్నవర్ ఉన్నారు. జనగామ పట్టణంలో అందరివాడుగా మెదిలిన గౌస్ మోహియుద్దీన్ మృతిపట్ల పలువురు విచారం వ్యక్తం చేసి శ్రద్ధాంజలి ఘటించారు. శ్రద్ధాంజలి కార్యక్రమంలో లయన్స్ జిల్లా గవర్నర్ కుందూరు వెంకట్‌రెడ్డి, వైస్ జిల్లా గవర్నర్ డా.చంద్రశేఖర్ ఆర్య, ఎన్.సుధాకర్



రెడ్డి, పూర్వ జిల్లా గవర్నర్లు కన్న పరశురాములు, కొత్తపల్లి జాన్‌బన్నీ, రెడ్‌క్రాస్ సొసైటీ జనగామ జిల్లా చైర్మన్ డా.డి.లవకుమార్‌రెడ్డి, జిల్లా చైర్మన్లు వి.హరికిషన్‌రెడ్డి, ఆర్.రమణారెడ్డి, రీజియన్ చైర్మన్ కలువల భాస్కర్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వై.సుధాకర్, విద్యాసంస్థల నాయకులు ఇ.ప్రభాకర్‌రెడ్డి, చిర్రా ఉపేందర్‌రెడ్డి, బార్ అసోసియేషన్ నాయకులు వి.ప్రసాదరావు, ఏ.బిక్షపతి, పురప్రముఖులు జె.సోమిరెడ్డి, పజ్జూరి లక్ష్మీనర్సయ్య, దస్తగిరి, అబ్దుల్లా, జమాల్‌షరీఫ్, అల్లాడి ప్రభాకర్‌రావు, రవీందర్, ప్రమోద్‌కుమార్, కృష్ణజీవన్ బజాజ్ తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్యాన్ని నివారిస్తేనే ప్రజారోగ్యం మెరుగుపడుతుంది

**చెన్నారావుపేట, అక్టోబర్ 5, ప్రభాతవార్త**



మన చుట్టూ ఉన్నటువంటి పారిశుద్ధ్యాన్ని నివారిస్తే ఆరోగ్యవంతమైన వాతావరణం ఏర్పడుతుందని వైద్యాధికారి డా.సరోజ అన్నారు. మండలంలోని పుల్లయ్యబోడు గ్రామంలో శనివారం వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరానికి వచ్చిన వారికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారిణి మాట్లాడుతూ ప్రజలు పరిసరాల పరిశుభ్రత పాటించడం ద్వారా అంటూ వ్యాధులను దూరంగా ఉండవచ్చని ఇంటి చుట్టు ఉన్న పరిశుభ్రత పట్ల నిర్లక్ష్యంగా ఉండటం వల్లనే దోమలు వృద్ధి చెంది జ్వర పీడితులు పెరుగుతున్నారని అన్నారు. వైద్య సిబ్బంది నిత్యం ప్రజలను చైతన్యం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో శ్రీవాణి, ఎంఎల్‌హెచ్‌పి డా.భవాని, సిహెచ్‌వో భద్రయ్య, ఎంపివో శ్రీధర్, రాజు, హెల్త్ సూపర్‌వైజర్ కీర్తి, వైద్య సిబ్బంది క్రాంతి, సరిత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

**-ఉప్పరపల్లిలో దోమల మందు పిచికారి....:** ఇటీవల డెంగ్యూ వ్యాధితో విద్యార్థిని మృతిచెందిన నేపథ్యంలో మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో దోమల మందు పిచికారి చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటి పరిసరాలతో పాటు గ్రామంలోని మురికి గుంతలలో కూడా దోమల మందు పిచికారి చేశారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ నందా, హెల్త్ సూపర్‌వైజర్ రామెల్, వైద్య సిబ్బంది వెంకట్‌రెడ్డి, రమ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోచమ్మ ఆలయంలో దుర్గామాతకు పూజలు

**నర్సంపేట, అక్టోబర్ 5, ప్రభాతవార్త**



పట్టణంలోని పదో వార్డులోని పోచమ్మ ఆలయంలో దుర్గామాత అమ్మవారికి మూడో రోజు అత్యంత వైభవంగా అన్నపూర్ణదేవి అవతారంలో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ నాగిశెట్టి పద్మప్రసాద్, పోచమ్మతల్లి మహిళా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వేద పండితులు నిశాంత్‌శర్మ, అయ్యగారిచే జరిపించారు. కౌన్సిలర్ మాట్లాడుతూ నర్సంపేట పట్టణ నియోజకవర్గం వార్డులోని ప్రజలందరు సుఖ సంతోషాలతో అష్టఐశ్వర్యాలతో పాడిపంటలతో సుఃఖసంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డులోని అమ్మవారి భక్తులు నాగిశెట్టి ప్రణీత, ప్రవీణ్, తాళ్లపల్లి కళ్యాణి, మామిడాల యాదమ్మ, మామిడాల కవిత, ఆదర్సండే రమాదేవి, కోల పద్మ, రావిళ్ల పద్మజా, ఉదయగిరి లక్ష్మి, వేముల సునిత, శ్రీరాముల స్వరూప, రాళ్లబండి సరోజన, సూత్రపు సరిత, శేర్ల శ్రీనివాస్, పైడిమల్ల స్వాతి, నరేష్, ఇప్ప గణేష్, వాకాటి సాదుల్లా, లక్క అభిరామ్, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం

**నర్సంపేట, అక్టోబర్ 5, ప్రభాతవార్త**



పిడిఎస్‌యు 50 వసంతాల స్వర్ణోత్సవాల సందర్భంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం స్థానిక నర్సంపేట డఫోడెల్ స్కూల్లో పీడీఎస్‌యూ 50 వసంతాల సందర్భంగా ప్రస్తుతం, పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పిడిఎస్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శి గుర్రం అజయ్, అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పిడిఎస్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శి గుర్రం అజయ్ అధ్యక్షతన నిర్వహించగా ఈ సందర్భంగా పిడిఎస్‌యు మాజీ నాయకులు, టిపిటిఎఫ్ జిల్లా కౌన్సిలర్ మహబూబాలి మాట్లాడుతూ ఉస్మానియా యూనివర్సిటీలో జార్జిరెడ్డి జంపాల ఆధ్వర్యంలో పిడిఎస్‌యు నిర్మాణం పురుడు పోసుకొని ఆనాటి నుండి నేటి వరకు 50 వసంతాలు పూర్తి చేసుకోవడం జరిగింది. పిడిఎస్‌యు చైతన్యాన్ని ప్రశ్నించే తత్వాన్ని శాస్త్రీయతను పోరాటాన్ని నేర్పారు. అణగారిన వర్గాల నుండి బలహీన వర్గాల వరకు పోరాటం ద్వారా చేయూత అందించిన ఘనత పిడిఎస్‌యు కుందని వారన్నారు. ఆకలి అయితే పోరాడమంది తిరగబడమంది పిడికిళ్ళు ఎంత మంది అలాంటి రోజులు నుండి ఈ రోజు బిజెపి పిఆర్‌ఎస్ఎస్ మతోన్మాద శక్తులను ఎండ కట్టడంలో జార్జిరెడ్డి జంపాల శ్రీపాద శ్రీహరి కోల శంకర్ దుస్స చేరాలు, రంగవల్లి, లాంటి ఎంతో మంది విద్యార్థి నాయకులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన ఘనత పీడీఎస్‌సి నాయకులకుందని వారు అన్నారు. ఇలాంటి కార్పొరేట్ వ్యవస్థలకు మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా ఉద్యమాలు నిర్వహించే సందర్భం వచ్చిందని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు రాష్ట్ర మాజీ కార్యదర్శి బండి కోటేశ్వర్లు, పూర్వ పిడిఎస్‌యు విద్యార్థి నాయకులు ఎలకంటి రాజేందర్, తోటకూరు రాజు, కొండ వెంకన్న, లవకుమార్, రత్నం రంజిత్, అభి తదితరులు పాల్గొన్నారు.

# రామన్నకుంటతండాలో కార్డర్ సర్చ్

**చెన్నారావుపేట, అక్టోబర్ 5, ప్రభాతవార్త**



చెన్నారావు పేట మండలంలోని రామన్న కుంటతండాలో పోలీసుల ఆధ్వర్యంలో శనివారం కార్డన్ సర్చ్ నిర్వహించారు. ఉన్నత అధికారుల ఉత్తర్వుల మేరకు ఎస్ఐ రాజేష్‌రెడ్డి ఆధ్వర్యంలో 50 మంది పోలీస్ సిబ్బందితో తండాలో ముమ్మరంగా సోదాలు నిర్వహించారు. అనుమానస్పదంగా కనిపించిన వాహనాలను ఆపి సంబంధిత ధృవపత్రాలను పరిశీలించారు. ఇట్టి కార్డెన్ సర్చ్‌లో 30 లీటర్ల గుడుంబా 1100 లీటర్ల జగ్గరి వాష్, 3బ్యాగ్స్ పటిక, 10 కేజీల బెల్లంను స్వాధీన పరుచుకొని ఎక్సైజ్ అధికారులకు అప్పగించడం జరిగిందని ఎస్ఐ పేర్కొన్నారు. కాగా ఇందులో పాల్గొన్న నెక్కొండ సిఐ చంద్రమోహన్ మాట్లాడుతూ ప్రజలు రోడ్డు భద్రత నియమాలు పాటించాలన్నారు. దృవీకరణ పత్రాలు లేని వాటిని సీజ్ చేసి జరిమానా విధిస్తామన్నారు. అలాగే చెడు వ్యసనాలకు దూరంగా ఉండలన్నారు. ముఖ్యంగా గుడుంబా విక్రయించడం నేరమన్నారు. అలాగే ప్రజలు చట్టాలను గౌరవిస్తూ శాంతి భద్రతలకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జనగామ



వార్త

జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పుల,తరిగొప్పుల, లింగాలఘణపురం

# ఘనంగా గడ్డం వెంకటస్వామి జయంతి వేడుకలు

**జనగామ టౌన్, అక్టోబరు 5 ప్రభాతవార్త :**



జనగామ జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా యూత్, స్పోర్ట్స్, టూరిజంశాఖ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్‌తో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా అధ్యక్షతన మాజీ కేంద్రమంత్రి పార్లమెంట్ సభ్యులు గడ్డం వెంకటస్వామి 95వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గడ్డం వెంకటస్వామి చిత్రపటానికి వారుపూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో డీవైఎస్ఓ వెంకట్‌రెడ్డి, డీపీవో రామారావునాయక్, బీసీవెల్ఫేర్ అధికారి రవీందర్, జిల్లా చేనేత, జౌళీశాఖ అధికారిణి చౌడేశ్వరి, డీఎంహెచ్ఓ రవీందర్‌గౌడ్, ఇతర జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తాడిచెట్టుపై నుండి పడి గీతన్నకు తీవ్ర గాయాలు

**-ఎంజిఎంకు తరలించిన గ్రామస్తులు**

**నల్లబెల్లి, అక్టోబర్ 5, ప్రభాతవార్త**



ప్రమాదవ శాత్తు తాడిచెట్టుపై నుండి జారిపడి ఓ గీతకార్మికుడికి తీవ్ర గాయాలైన సంఘటన మండల ంలోని కన్నారా వుపేట గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు గ్రామస్తుల కథనం ప్రకారం తండరాంబాబు అనే గీత కార్మికుడు కులవృత్తిలో భాగంగా రోజు వారి పనులలో తాడిచెట్టు ఎక్కి కల్లుగీసే కార్యక్రమాన్ని చేపడుతుండగా ఆ తాడిచెట్టు నుండి ప్రమాదవశాత్తు జారిపడటంతో నడుము తల భాగంలో తీవ్ర గాయాలు కాగా ఇది గమనించిన గ్రామస్తులు ఓ ప్రైవేటు వాహనంలో ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో 108 అంబులెన్స్ రావడంతో ఆ వాహనం ద్వారా వరంగల్ ఎంజిఎం ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారు. ఈ నేపథ్యంలో రాంబాబు పరిస్థితి విషమంగా ఉందని ఎంజిఎం వైద్యులు పేర్కొన్నట్లు కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పేర్కొన్నారు.

**-మెరుగైన వైద్యం అందించండి.....:** ప్రమాదవశాత్తు తాడిచెట్టుపై నుండి పడి తీవ్ర గాయాల పాలైన తండ రాంబాబు అనే గీతకార్మికుడికి ప్రభుత్వం మెరుగైన వైద్యం అందించి వారి కుటుంబాన్ని ఆదుకోవాలని గీత కార్మిక సంఘం మండల కమిటీ ప్రభుత్వాన్ని కోరింది.

# రైస్‌మిల్లులు తనిఖీలు చేసిన ఎఫ్‌సిఐ అధికారులు

**ఖానాపురం, అక్టోబర్ 5, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని పలు రైస్‌మిల్లులను ఎఫ్‌సిఐ అధికారులు శనివారం ధాన్యం బస్తాల నిల్వలను తనిఖీచేశారు. మండల కేంద్రంలోని శ్రీనివాస, విజయలక్ష్మి, శివసాయి రైస్‌మిల్లుల్లో ధాన్యం నిల్వలను పరిశీలించారు. స్టాకులో ఎలాంటి లేకుండా ఉన్నాయని అధికారులు తెలిపారు. మండలంలోని పలు రైస్‌మిల్లులను ఇంకా తనిఖీలు చేయవల్సి ఉంటుందని అన్నారు. ఇటీవల కాలంలో రాష్ట్రంలో కొన్ని రైస్‌మిల్లులు ప్రభుత్వానికి ఇవ్వాల్సిన బియ్యం ఇవ్వకుండా ధాన్యాన్ని అక్రమంగా అమ్ముకున్న ఆరోపణల నేపథ్యంలో ఈ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిసింది. ఈ తనిఖీల్లో డిస్ట్రిక్ మేనేజర్ రవీందర్, స్టేట్ టీమ్ మెంబర్ ప్రశాంత్, సివిల్ సప్లై డీటీ సంధ్యరాణి, కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

# స్పార్క్ మార్ట్ ప్రారంభించిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి

నెక్కొండ, అక్టోబర్ 5, ప్రభాతవార్త

మండల కేంద్రానికి చెందిన ఆర్ఎంపి డాక్టర్ కొంకాల సాంబయ్య గారి సోదరుడు కొంకాల సతీష్ నెక్కొండ వైఎస్సార్ సెంటర్లో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసుకున్నటువంటి స్పార్క్ మార్ట్ జనరల్ స్టోర్‌ని నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆయనతో పాటు నర్సంపేట పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, నర్సంపేట కోర్టు ఏజీపీ అడ్వకేట్ బండి



శివకుమార్, రామాలయ అభయ అంజనేయస్వామి టెంపుల్ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్‌రెడ్డి, బెజ్జంకి వెంకటేశ్వర్లు, ఓబీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కుసుమ చెన్నకేశవులు, ఈదునూరి సాయికృష్ణ, కొల్లి వెంకట సుబ్బారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రావుల మహిపాల్‌రెడ్డి, బొమ్మెరబోయిన రమేష్, ఎండి ఖలీల్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్, మైనార్టీ నాయకులు షేక్ షబ్బీర్ ఎండి అన్వర్, ఎండి అఫ్జల్, గంధం సుధాకర్, బీసీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి ఎడ్ల వెంకన్న, గడ్డం ఆనందం, కక్కెర్ల ఐలయ్య, ఈదునూరి ప్రభాకర్, ముద్రబోయిన శ్రీకాంత్, కక్కెర్ల నాగయ్య, తాళ్లపల్లి భాస్కర్, వడ్డె సూర్యనారాయణ, దుర్గాల అశోక్, తాళ్లపల్లి చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.

## రావుల నరసింహారెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే

నెక్కొండ, అక్టోబర్ 5, ప్రభాతవార్త



మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రావుల నరసింహారెడ్డి అనారోగ్యంతో బాధపడుతుండగా ఆయన ఇంటికి వెళ్లి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, ఆయనతో పాటు నర్సంపేట పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, నర్సంపేట కోర్టు ఏజీపీ అడ్వకేట్ బండి శివకుమార్, రామాలయ అభయ అంజనేయస్వామి టెంపుల్ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్‌రెడ్డి, బెజ్జంకి వెంకటేశ్వర్లు, ఓబీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కుసుమ చెన్నకేశములు ఈదునూరి సాయికృష్ణ, కొల్లి వెంకటసుబ్బారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రావుల మహిపాల్‌రెడ్డి, బొమ్మెరబోయిన రమేష్, ఎండి. ఖలీల్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్ మైనార్టీ నాయకులు షేక్ షబ్బీర్ ఎంఇ. అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

## నెక్కొండ, పోలీస్టేషన్‌ను తనిఖీ చేసిన ఏసీపీ

నెక్కొండ, అక్టోబర్ 5, ప్రభాతవార్త



వార్షిక తనిఖీలో భాగంగా నెక్కొండ పోలీస్టేషన్‌ని ఏసీపీ కిరణ్ ఆకస్మికత నిఖీ నిర్వహించారు. అందులో భాగంగా పోలీస్టేషన్‌లో పనిచేసే సిబ్బంది యొక్క క్రమశిక్షణ వారి యొక్క ఆరోగ్యం గురించి తెలుసుకోవడం జరిగింది. అదేవిధంగా స్టేషన్‌కు వచ్చే ప్రజలతో మర్యాదగా ప్రవర్తించడం వారి యొక్క సమస్యలను తెలుసుకొని న్యాయం చేయాలని తెలపడం జరిగింది అదేవిధంగా తనిఖీలో భాగంగా పోలీస్టేషన్ యొక్క రికార్డ్ తనిఖీ చేయగా, రౌడీస్, సస్పెక్ట్‌లపై నిఘా పంచాలని తెలపడం జరిగింది. కేసులను సత్వరమే తనిఖీ పూర్తి చేసి న్యాయం చేయాలని అదేవిధంగా పోలీస్టేషన్ యొక్క పరిసరాలు అన్నింటిని చెక్ చేసి తగిన సూచనలు ఇచ్చారు. సిఐ చంద్రమోహన్, ఎస్ఐ మహేందర్ సిబ్బంది పాల్గొన్నారు.

## మండల పరిషత్ కార్యాలయంలో బతుకమ్మ వేడుకలు

దుగ్గొండి, అక్టోబర్ 5, ప్రభాతవార్త

దుగ్గొండి మండల పరిషత్ కార్యాలయంలో సిబ్బంది బతుకమ్మ సంబరాలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సాంప్రదాయానికి అద్దంపట్టే బతుకమ్మ పండుగను ప్రతి ఒక్కరు సంతోషంగా జరుపుకోవాలన్నారు. ఎంపిడివో అరుందతి, డీటీ ఉమారాణి, పంచాయతీ కార్యదర్శులు స్రవంతి, కావ్య, సరిత, సుమలత, జయశ్రీ, మంజులలు పాల్గొన్నారు.

## శరీర అవయవ దానం చేసిన కుటుంబాలను ఆదర్శంగా తీసుకోవాలి

చెన్నారావుపేట, అక్టోబర్ 5, ప్రభాతవార్త



ఎలాంటి స్వార్ధ్యం లేకుండా ప్రజాహితం కోరి శరీర అవయవ దానం చేసిన కుటుంబాలను ప్రజలు ఆదర్శంగా తీసుకోవాలని తెలంగాణ నేత్ర శరీరదాతల అసోసియేషన్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు మల్లారెడ్డి అన్నారు. చెన్నారవుపేట మండలం ఉప్పరపల్లి గ్రామవాసి కోన్‌రెడ్డి అయిల్‌రెడ్డి(85 ఇటీవల మరణించిన విషయం తెలిసిందే ఈ మేరకు సహజ హితం కోరి కుటుంబ సభ్యులు భార్య ఉపేంద్ర, కుమారుడు రామ్మోహన్‌రెడ్డి సహకారంతో ప్రార్థివ దేహాన్ని వైద్య విద్య నిమిత్తం నర్సంపేట ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్‌దాస్‌కి అప్పగించారు. కాగా మృతుడికి దశ దిన కార్యక్రమం శనివారం నిర్వహించారు. అనంతరం నేత్ర అవయవ శరీర దాతల అసోసియేషన్ ఉమ్మడి వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో సంస్మరణ సభ నిర్వహించి, దేహదానం చేసి, గొప్ప త్యాగం చేసిన కుటుంబ సభ్యులను శాలువాతో సత్కరించి ప్రిన్సిపాల్ జారి చేసి శరీర దాన సర్టిఫికెట్ అసోసియేషన్ ఇచ్చిన అభినందన పత్రం వారి కుటుంబానికి అందించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వచ్చిన బందుమిత్రులందరికి నేత్ర శరీర దానంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శరీర నేత్ర అవయవ దానం చేసిన వారిని ఆదర్శంగా తీసుకొని మరణానంతరం సమాజానికి తోడ్పడాలన్నారు. వివరాలకు 8790548706, సెల్ నెంబర్ సంప్రదించవలసినదిగా కోరారు. ఈ కార్యక్రమంలో బంధుమిత్రులు, రాఘవరెడ్డి, బుచ్చిరెడ్డి, మల్లారెడ్డి, లక్ష్మారెడ్డి, అసోసియేషన్ ఉపాధ్యక్షులు రాజమౌళి, ప్రధాన కార్యదర్శి కే. శంకర్రావుయాదవ్, ఏ.రాజేంద్రప్రసాద్, సలహాదారు నవీన్‌కుమార్ పాల్గొన్నారు.

## నేటి ఉద్యమకారుల సదస్సుకు తరళండి

నర్సంపేట, అక్టోబర్ 5, ప్రభాతవార్త



నేడు పట్టణంలోని సిటిజన్ క్లబ్‌లో నిర్వహించతలపెట్టిన ఉద్యమకారుల సదస్సుకు డివిజన్‌లోని అన్ని గ్రామాల నుంచి ఉద్యమకారులు అధిక సంఖ్యలో తరళిరావాలని టిజెఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంబటి శ్రీనివాస్ కోరారు. శనివారం పట్టణంలోని కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ సాధన కోసం జరిగిన ఉద్యమంలో నర్సంపేట డివిజన్‌లో అన్ని కుల సంఘాలు ఏకమై అంబేద్కర్ సెంటర్‌లో 736 రోజులు దీక్ష చేపట్టామన్నారు. 1200మంది విద్యార్థుల బలిదానాలు చేసుకొని సాధించుకున్న తెలంగాణలో ఉద్యమకారులు తమ హక్కులను సాధించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సదస్సును విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో మహిళా జేఏసి కన్వీనర్ గుడిపూడి అరుణరాంచందర్, టిజెఎస్ జిల్లా అధ్యక్షులు ఎస్కే.జావెద్, ఎర్ర జగన్మోహన్‌రెడ్డి, సోల్తి సాయికుమార్, జగన్‌నాయక్, వేముల రవి తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

**నర్సంపేట, నల్లబెల్లి, చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం**

## దుర్గామాత దీవెనలు అందరిపై ఉండాలి

-ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నల్లబెల్లి, అక్టోబర్ 5, ప్రభాతవార్త



దుర్గామాత దీవెనలు పాడిపంటలతో పాటు ప్రజలందరిపై ఉండాలని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని అరవయ్యపల్లి శివారు దుర్గామాత దేవాలయాన్ని దేవాలయంలోని అమ్మవారి ప్రతిష్టా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి శనివారం ముఖ్య అతిథిగా పాల్గొని విగ్రహ ప్రతిష్టా కార్యక్రమాన్ని ప్రారంభించడంతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ శిఖర తోరణాన్ని వేదపండితులకు అందజేశారు. అరువయ్యపల్లి బిల్లానాయక్‌తండా గ్రామాలకు చెందిన గ్రామస్తులు ఏకమై దుర్గామాత దేవాలయ కమిటిగా ఏర్పడి ఆర్థిక సహాయ సహకారాలు అందించడంతో పాటు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తన నిధుల నుండి ప్రత్యేక నిధిని దేవాలయానికి విడుదల చేయడంతో దేవాలయ నిర్మాణం పూర్తి చేసుకోవడంతో పాటు విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నిర్మాణ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. దేవాలయ నిర్మాణానికి ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయాన్ని అందజేసిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి రెండు గ్రామాల ప్రజలు అభినందనలు తెలియజేయడంతో పాటు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ముందుగా గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యే దొంతికి గ్రామస్తులు డప్పుచప్పుళ్ల మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు రెండు గ్రామాల ప్రజలు కాంగ్రెస్ పార్టీ మండల, నియోజకవర్గ జిల్లా స్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాంప్రదాయానికి ప్రతీక బతుకమ్మ ఉత్సవాలు

-బాలాజీ విద్యా సంస్థల చైర్మన్

నర్సంపేట, అక్టోబర్ 5, ప్రభాతవార్త

తెలంగాణ సాంప్రదాయానికి ప్రతీక బతుకమ్మ సంబరాలు అని బాలాజీ విద్యా సంస్థల చైర్మన్ డా.రాజేంద్రప్రసాద్‌రెడ్డి అన్నారు. నర్సంపేట మండలం లక్నెపల్లి శివారు బిట్స్ కళాశాలలో బతుకమ్మ, దసరా వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. కళాశాలకు చెందిన విద్యార్థులు, అధ్యాపకులు తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి ఒక్కచోటకు చేర్చి బతుకమ్మ పాటలతో ఆడుకున్నారు. అనంతరం దసరా పండుగలో ప్రత్యేకమైన శమీ(జమ్మి) పూజను రావాణాసుర వధను చేశారు. చెడుపై మంచి విజయాన్ని ప్రతిభింభించేది దసరా అని చైర్మన్ రాజేంద్రప్రసాద్‌రెడ్డి అన్నారు. అధ్యాపకులు, విద్యార్థులు సాంప్రదాయ వస్త్రాలతో ఈ కార్యక్రమాలకు హాజరవ్వగా కళాశాలలో పండుగ వాతావరణం ఉట్టిపడింది. ఈ వేడుకల్లో కళాశాల ప్రిన్సిపాల్ వీఎస్‌హరిహరన్, అకాడమిక్ కోఆర్డినేటర్ నారాయణ, ఏవో సురేష్, ఫణీందర్, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.



# భూముల అన్యాక్రాంతంకు చర్యలు చేపట్టాలి

*భూపాలపల్లి, అక్టోబర్05, ప్రభాతవార్త*




చెరువు శిఖం భూములను ఆక్రమించి అద్దాల మేడలు కట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని సీపీఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారపెల్లి మల్లేష్ డిమాండ్ చేశారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలో సీపీఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం శనివారం పట్టణ కార్యదర్శి చంద్రగిరి శంకర్ అద్యక్షతన జరిగింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంతో పాటు పలు మండల కేంద్రాల్లో అక్రమంగా చెరువు శిఖం భూములను ఆక్రమించి అనేక మంది నిర్మాణాలు చేపట్టారని ఆరోపించారు. జిల్లా వ్యాప్తంగా చెరువు శిఖం భూముల ఆక్రమణ విషయంలో రెవిన్యూ అధికారులతో సమగ్రంగా సర్వే చేయించి చెరువులను కాపాడాలని, అద్దాల మేడలు కట్టిన వాటిని కూల్చివేయాలని కోరారు. నిరుపేదలకు చట్టబద్దత కల్పించి పట్టాలు ఇవ్వాలని, రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర సర్వే నిర్వహించాలని డిమాండ్ చేశారు. నాయకులు శీలపాక నరేష్, పోషాలు, కనకం సుమన్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## పతకాలను సాధించిన శ్రీనివాసరెడ్డికి సన్మానం

*భూపాలపల్లి, అక్టోబర్05, ప్రభాతవార్త*



ఒరిస్సాలోని ఎంసిఎల్ కంపనీలో జరిగిన బాడీ బిల్డింగ్, వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్ పోటీలలో బంగారు పతకాలను సాధించిన భూపాలపల్లి ఏరియాలోని కేటికే 6వ గని కోల్‌కట్టర్ సుంకరి శ్రీనివాసరెడ్డిని శనివారం సింగరేణి అధికారులు ఘనంగా సన్మానించారు. పవర్ లిఫ్టింగ్, బాడీ బిల్డింగ్‌లలో రెండు డబుల్ బంగారు పతకాలను సాధించిన శ్రీనివాసరెడ్డిని జీఎం సయ్యద్ హబీబ్‌హుస్సేన్ అభినందిస్తూ శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి, గుర్తింపు, ప్రాతినిద్య సంఘాలకు చెందిన నాయకులు మోటపలుకుల రమేష్, జోగ బుచ్చయ్య, స్పోర్ట్స్ సూపర్‌వైజర్ పర్స శ్రీనివాస్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ శ్రావన్‌కుమార్, కోఆర్డినేటర్ వై తిరుమల్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి ఆలయ నిర్మాణం కోసం భూమిపూజ

*భూపాలపల్లి, అక్టోబర్05, ప్రభాతవార్త*

భూపాలపల్లి పట్టణంలోని సింగరేణి రెస్క్యూ స్టేషన్ ఆవరణలో శ్రీకనకదుర్గ ఆమ్మవారు ఆలయ నిర్మాణం కోసం శనివారం భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిధిగా ఎంఎల్‌ఏ గండ్ర సత్యనారాయణరావు, మైన్స్ రెస్క్యూ జీఎం శ్రీనివాసరెడ్డి, ఏరియా జనరల్ మేనేజర్ సయ్యద్ హబీబ్‌హుస్సేన్‌లు హాజరై భూమి పూజ కార్యక్రమంను నిర్వహించారు. అనంతరం ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణరావును సింగరేణి ఆద్వర్యంలో శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటుజిఎం కవీంద్ర, మైన్స్ రెస్క్యూ ఇంచార్జ్ ఎస్ రవీందర్, గుర్తింపు, ప్రాతినిద్య సంఘాలకు చెందిన నాయకులు మోటపలుకుల రమేష్, జోగ బుచ్చయ్య, సింగరేణి కాలరీస్ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ గడిపె చక్రపాణి, కేంద్ర కమిటీ ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు, బ్రాంచీ కార్యదర్శి మండల శ్రీనివాస్ తదితరులు హాజరయ్యారు.



## కేటికే 5వ గని ఆవరణలో విజేతలకు ఘన సన్మానం

*భూపాలపల్లి, అక్టోబర్05, ప్రభాతవార్త*



ఒరిస్సాలోని ఎంసిఎల్ కంపనీలో జరిగిన బాడీ బిల్డింగ్, వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్ పోటీలలో పతకాలను సాధించిన భూపాలపల్లి ఏరియాలోని కేటికే 5వ గని కార్మికులను శనివారం సింగరేణి అధికారులు ఘనంగా సన్మానించారు. పవర్ లిఫ్టింగ్‌లో కే శ్రీలేఖ్య, దువ్వ అనుష కాంస్య పతకం సాధించగా ఏఐటియుసి ఫిట్ కార్యదర్శి దోర్నాల తిరుపతి ఆద్వర్యంలో గని మేనేజర్ జాకీర్‌హుస్సేన్ శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచీ సహాయ కార్యదర్శి ఎండి ఆసీఫ్‌పాష, నాయకులు రామన్న, ప్రకాష్, కుమారస్వామి, ఎన్ సత్తి, రాజేందర్, రమేష్, రాంచందర్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా ఈ కార్యక్రమంలో ఫిట్ ఇంజనీర్ రమేష్, వెల్ఫేర్ ఆఫీసర్ ఎలిగేటి సందీప్‌కుమార్, ఐఎన్‌టియుసి ఫిట్ సెక్రటరి గట్టురాజు పాల్గొన్నారు.

## నేత్రపర్వంగా రామయ్య కళ్యాణం

*భద్రాచలంకల్చురల్, ప్రభాతవార్త :*



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం నేత్రపర్వంగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్త్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణిత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపో యారు. వేదపండితుల మంత్రోచ్చరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

## జయశంకర్ వార్త

జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హార్‌రావు, రేగొండ

## కేటికే 6వ గని ఆవరణలో మహాఅన్నదానం

*భూపాలపల్లి, అక్టోబర్05, ప్రభాతవార్త*



శ్రీదేవిశరన్నవరాత్రోత్సవాలను పురస్కరించుకొని భూపాలపల్లి ఏరియాలోని కేటికే 6వ గని ఆవరణలో గల శ్రీ విజయదుర్గ ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. గని మేనేజర్ రాంభరోస్ మెహతో, సేఫ్టీ ఆఫీసర్ నాగరాజు, సెక్షన్ ఆఫీసర్ మహేందర్, వెంటిలేషన్ ఆఫీసర్ శివ, ఆలయ కమిటీ కన్వీనర్‌లు అన్నం వెంకటేశ్వర్లు, సురిమిళ్ల శ్రీనివాస్, ఏఐటియుసి, ఐఎన్‌టియుసి ఫిట్ సెక్రటరీలు పి శ్రీనివాస్, చిరుత లక్ష్మినారాయణ తదితరులు పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం గని ఆవరణలో జరిగిన మహాఅన్నదాన కార్యక్రమంకు పట్టణంలోని కార్మిక కుటుంబాలు, భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## మెప్మా సిబ్బంది, ఆర్పీలకు మెప్మా కార్యాక్రమాలపై రివ్యూ

*భూపాలపల్లి, అక్టోబర్05, ప్రభాతవార్త*



భూపాలపల్లి మున్సిపల్ కార్యాలయంలో శనివారం మెప్మా సిబ్బంది, ఆర్పీలకు మెప్మా కార్యక్రమాలపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మెప్మా కార్యక్రమాల్లో మహిళాశక్తికి సంబందించిన టార్గెట్‌లను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. అలాగే బ్యాంకు లింకేజి, నూతన సంఘాల ఏర్పాటు గురించి మెప్మా సిబ్బందితో చర్చించారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ రాజేశ్వర్, మెప్మా డీఎంసి రాజేశ్వరి, ఏడిఎంసి శ్యాంబాబు, సీవో నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఆద్వర్యంలో కాకా జయంతి

*భూపాలపల్లి, అక్టోబర్05, ప్రభాతవార్త*

కేంద్ర మాజీ మంత్రి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి జి వెంకటస్వామి జయంతిని తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు సింగరేణి యాజమాన్యం శనివారం నిర్వహించింది. జీఎం కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కాక వెంకటస్వామి చిత్ర పటానికి భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణరావు, సింగరేణి జనరల్ మేనేజర్ సయ్యద్ హబీబ్‌హుస్సేన్ పూలమాల వేసి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిద్య సంఘాలకు చెందిన నాయకులు మోటపలుకుల రమేష్, జోగ బుచ్చయ్య, నాయకులు అప్పం కిషన్ తదితరులు పాల్గొన్నారు.



## శీతాఫలంలో ఉండే ఎన్నో పోషకాలు సమృద్ధి -ఫైబర్, ఇనుము, మెగ్నీషియం, కాపర్, క్యాల్షియం, విటమిన్లు పుష్కలం



ప్రభాతవార్త ఎల్కతుర్తి: మండల కేంద్రంలో స్థానిక కాకతీయ వనవిహార్(పార్క్) సమీపంలో ఆరోగ్య కేంద్రం వద్ద సీతాఫలాలను ప్రత్యేకంగా సెప్టెంబర్, అక్టోబర్, నవంబర్ మాసాలలో విపరీతంగా సీతాఫలాలను సిద్దిపేట్, హుస్నాబాద్, భీమదేవరపల్లి మండలాల నుండి అక్కడ సహజంగా దొరికే సీతాఫలాలు గంపలతో తీసుకువచ్చి సిద్దిపేట్, కరీంనగర్, వరంగల్ హైవే సమీపంలో ఉన్న నేషనల్ హైవేలో అమ్ముతుండగా బాటసారులు పుష్కలంగా కొనుగోలు చేస్తున్నట్లు అమ్మకం దారులు, కొనకం దారులు తెలియజేస్తున్నారు. ఒక్కొక్క గంపకు రూ.200 నుండి రూ.300 వరకు సేల్ చేస్తున్నట్లు వ్యాపారులు తెలియజేస్తున్నప్పటికీ రోజు 1000 నుంచి 2000 వరకు లాభాలను అర్జిస్తున్నామని అమ్మకందారులు తెలియజేస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సీతాఫలాలు సహజంగానే చెట్లపైన ఇంటి దగ్గరనే పండుతాయని, వాటికి ఎలాంటి రసాయనాలు లేకుండా సహజ సిద్ధంగా దొరికే పండ్లను తినడం వల్ల ఆరోగ్యము మెరుగ్గా ఉంటుందని, వాటిలో పోషక విలువలు కూడా సమృద్ధిగా ఉన్నాయని వైద్య అధికారులు, అధ్యాపకులు, డాక్టర్లు ఈ సందర్భంగా తెలియజేస్తున్నారు. అలాగే సీతాఫలంలో విటమిన్ ఏబీసీకేతోపాటు రెండు మెదడు గుండె సమస్యలను మెరుగ్గ ఉంచడమే కాకుండా సీతాఫలాల పండ్లు తినడం వల్ల మనిషి యొక్క శరీరం మృదువుగా ఉంచుతుందని ఈ సందర్భంగా వారు తెలిపారు.

## అంబేద్కర్ విగ్రహ ఆవరణలో రావణ వధ నిషేధం అంబేద్కర్ సంఘం అధికార ప్రతినిధి తూముల సదానందం డిమాండ్



ప్రభాతవార్త ఎల్కతుర్తి: మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహ ప్రాంగణంలో దసరా పండుగ రోజు నిర్వహించబోయే రావణ వద నిషేధమని విలేకరుల సమావేశంలో తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి తూముల సదానందం రాష్ట్ర నాయకులు మేకల చేరాలు ఈ సందర్భంగా తెలిపారు. వారు అంబేద్కర్ విషయాన్ని అనుసరిస్తూ స్థానిక ఎస్సై, ఎంపీడీవో, తహసిల్దార్, ప్రభుత్వ అధికారులకు వినతిపత్రం అందజేస్తూ మాట్లాడారు. ఎల్కతుర్తి బస్టాండ్ కూడలిలోని అంబేద్కర్ విగ్రహ ప్రాంగణంలో రావణ వద కార్యక్రమం చేసి అంబేద్కర్ ఆశయాలను హేళన చేసినట్లు అని అంబేద్కర్ సిద్ధాంతాలను కించపరిచినట్లు అవుతుందని, ప్రజాప్రతినిధులకు, యువకులకు కోరుతూ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరి వారు కాదని మరొక్కసారి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు మేకల చెరలు, మండల అధ్యక్షులు ఆర్యన్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి శనిగరపు వెంకటేష్, దామెర గ్రామ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కడారి రాజేందర్, సంఘ నాయకులు సాతురి రాజమౌళి, గొర్రె థామస్, పెండ్యాల సుదర్శన్, గంగారపు పాపయ్య, సాతురి ప్రసాద్ పాల్గొన్నారు.

## మోరిపై నుండి పడి వృద్ధుడు మృతి

ప్రభాతవార్త ఎల్కతుర్తి: మండలంలోని సూరారం గ్రామానికి చెందిన మైన ఐలయ్య తండ్రి గట్టయ్య(70) శనివారం ఉదయం ఎల్కతుర్తిలోని బ్యాంకు వద్దకు ఫించన్ తీసుకుందామని 12 గంటల మధ్యలో సూరారం నుండి బయలు దేరి ఎమ్మార్వో ఆఫీస్ వద్ద ఉన్న మోరిపై సేద తీర్చుకుందాం అని కూర్చోగా కింద పడి మృతి చెందినట్లు స్థానిక పోలీస్ స్టేషన్లో తన భార్య వినోద ఫిర్యాదు చేయగా దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజకుమార్ తెలిపారు.

## గంధంపల్లిలో అందని మిషన్ భగీరథ నీరు -స్పందించి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే



బయ్యారం,అక్టోబర్5,ప్రభాతవార్త: మండలంలోని గంధంపల్లి, కొత్తపేట గ్రామపంచాయతీ పరిధిలో పలు కాలనీ వాసులకు మిషన్ భగీరథ నీరు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్న క్రమంలో విషయం తెలుసుకున్న జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి భూక్య ప్రవీణ్‌నాయక్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య తన సొంత నిధుల నుండి రూ.5లక్షలు మంజూరు చేసి శనివారం రక్షిత మంచినీటి పైప్‌లైన్ పనులు ప్రారంభించారు. వెంటనే స్పందించిన గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులకు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపార్టీ అధ్యక్షుడు కారుపోతుల రామ్మూర్తి, ధనసరి వీరభద్రం, రాంబాబు, బాలరాజు, సతీష్, శ్రీను, సంతోష్, లింగయ్య, రామయ్య, అశోక్‌రెడ్డి, ఉపేంద్ర, యాకుబ్ తదితరులు పాల్గొన్నారు.

## నరేష్‌రెడ్డి మరణం బాధాకరం -సొసైటి చైర్మన్ మధుకర్‌రెడ్డి



బయ్యారం,అక్టోబర్5,ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నూకల నరేష్‌రెడ్డి అకాల మరణం బాధాకరం అని బయ్యారం సొసైటి చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి అన్నారు. శనివారం నరేష్‌రెడ్డి భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు ముసలయ్య, చావల శ్రీను, నాగేశ్వర్‌రావు, వెంకటపతి తదితరులు ఉన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కాక



మహబూబాబాద్,అక్టోబర్5,ప్రభాతవార్త: బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గడ్డం వెంకటస్వామి అని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ అన్నారు. శనివారం కాక 95వ జయంతి సందర్భంగా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పార్లమెంట్ సభ్యులు, కేంద్ర,రాష్ట్ర మంత్రిగా, ఎమ్మెల్సీగా, ఎమ్మెల్యేగా విశిష్ట సేవలందించారన్నారు. ఈ కార్యక్రమంలో బిసి వెల్ఫేర్ ఆఫీసర్ నర్సింహస్వామి, డిసిఓ వెంకటేశ్వర్లు, సురేష్, డిహెచ్ఓ మరియన్న, డిఎఓ విజయనిర్మల, కలెక్టరేట్ పర్యవేక్షకులు బాలకిషన్ తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ వార్త

**మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల**

## కాంగ్రెస్ నాయకులు సత్తయ్యకు పితృవియోగం



కురవి,అక్టోబర్5,ప్రభాతవార్త: మండలకేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బత్తిని సత్తయ్య తండ్రి మరణించడంతో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నారాయణ రాజేందర్ వారి భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆయన వెంట జగన్మోహన్‌రెడ్డి, మిర్యాల లక్ష్మయ్య, వీరన్న, నాగరాజు, బుక్క నాగరాజు, వీరన్న, కృష్ణ, కొంతం వీరన్న తదితరులు ఉన్నారు.

## పేదలకు సిపిఐ చేయూత



మరిపెడ,అక్టోబర్5,ప్రభాతవార్త: ఇటీవల కురిసిన భారీ గాలివానకు మండలంలో గండెపూడి గ్రామంలో చెట్టుకూలడంతో దళితుల ఇండ్లు నేలమట్టం కాగా విషయం తెలుసుకున్న సిపిఐ నాయకులు ఒక్కో కుటుంబానికి 25కిలోల బియ్యం అందజేసినట్లు తెలిపారు. ఈసందర్భంగా సిపిఐ గ్రామశాఖ ప్రధాన కార్యదర్శి గుండగాని మధుసూదన్ మాట్లాడుతూ ఘటన జరిగి నాలుగు రోజులు అవుతున్నా అధికారులు వచ్చి చూసి వెళ్లారే తప్పా వారికి ఎలాంటి తక్షణ సహాయం అందజేయలేదని విమర్శించారు. నష్టపోయిన కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలని కోరారు. అదేవిధంగా గత ఆగస్టులో కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన వారికి నష్టపరిహారం అందజేయాలన్నారు. లేనియెడల బాధితులతో కలసి ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్, షరీఫ్, ఇమామ్‌సాబ్, ఉప్పలయ్య, వెంకన్న, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## రిలయన్స్ టవర్‌ను తొలగించాలి

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,అక్టోబర్5,ప్రభాతవార్త:



పట్టణంలోని అడ్వకేట్ కాలనీలో రిలయన్స్ టవర్‌ను వెంటనే తొలగించాలని మున్సిపల్ కౌన్సిలర్ అజయ్ సారథి రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రిలయన్స్ టవర్ వల్ల కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. టవర్‌పై పక్షులు గ్రుడ్లు పెట్టి మలమూత్ర విసర్జన చేయడంతో వాటి నుండి వచ్చే దుర్వాసనతో ప్రజలు అనారోగాల భారిన పడుతున్నారన్నారు. స్పందించిన కమిషనర్ టౌన్ ప్లానింగ్ అధికారితో వచ్చి పరిశీలించి కాలనీవాసులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ కాలనీ అధ్యక్షులు రామచంద్రారెడ్డి, తిరుమలేష్, గోపాల్, ప్రసాద్, ప్రశాంత్, సూర్యప్రకాష్, రాజేంద్రప్రసాద్, వీరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి సిపిఎం పోరాటం

నెల్లికుదురు,అక్టోబర్ 5, ప్రభాతవార్త



కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు విస్మరిస్తున్న ప్రజాసమస్యల పరిష్కారానికి పోరాటాలు చేయడానికి సిపిఎం నాయకులు,కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని సిపిఎం జిల్లా కార్యదర్శి సభ్యులు గునిగంటి రాజన్న పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని నైనాల గ్రామంలో సిపిఎం గ్రామశాఖ మహాసభను తోట నర్సయ్య అధ్యక్షతన నిర్వహించగా,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసి మాట్లాడుతూ....కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలం చెందాయన్నారు.కేంద్రం రోజురోజుకు దోపిడి వ్యవస్థను ప్రోత్సహిస్తూ,ప్రభుత్వ ఆర్థిక సొత్తును మింగుతూ పరిపాలన చేస్తుందని దుయ్యబట్టారు.రైతులందరికి పూర్తిస్థాయిలో రూ.2లక్షలపైనా చేయాలని,రైతు భరోసా అమలు చేయాలని ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డులు,పెన్షన్ల పెంపు వంటి అనేక వాగ్దానాలను అమలు చేయాలని లేని పక్షంలో ప్రజలను సమీకరించి పెద్దఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి పెరుమాండ్ల తిలక్‌బాబు నాయకులు బాబుగౌడ్,ఇసంపెల్లి సైదులు,రామరాజు,బాణాల యాకయ్య,సమ్మయ్య,బత్తిని వెంకన్న,పుల్లయ్య,తోట శ్రీనివాసన,సునిల్ తదితరులు పాల్గొన్నారు.

## షూటింగ్‌బాల్‌లో కళాశాల విద్యార్థుల ప్రతిభ

నెల్లికుదురు,అక్టోబర్ 5, ప్రభాతవార్త



ఇటీవల నారాయణఖేడ్‌లో జరిగిన 43వ తెలంగాణ రాష్ట్ర స్థాయి షూటింగ్‌బాల్ చాంపియన్‌షిప్..2024 జూనియర్ బాలబాలికల విభాగంలో జిల్లాస్థాయి నుండి స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలబాలికలు అత్యుత్తమ ప్రతిభ కనపర్చి,రాష్ట్రంలో 2వ స్థానంలో నిలిచినట్లు కళాశాల క్రీడా ఇంచార్జి డా.యనమల సుధాకర్ తెలిపారు.శనివారం విలేకరులతో మాట్లాడుతూ...కళాశాలలో విద్యాభ్యాసం చేస్తున్న జి అన్వేష్,జి సాగర్,ఆసిస్,అక్షిత,కల్పన జిల్లా జట్టులో ఎంపికై,రాష్ట్ర స్థాయిలో తమ ప్రతిభను చాటారని తెలిపారు.కాగ కీడలో ప్రతిభ కనపర్చిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్‌తోపాటు అధ్యాపక బృందం శనివారం ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు,మదర్ వాలంటరీ వ్యవస్థాపకులు సిరికొండ విక్రమ్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.

## నరేష్‌రెడ్డికి మండల నాయకుల కన్నీటి వీడ్కోలు

దంతాలపల్లి,అక్టోబర్ 5, ప్రభాతవార్త



కాంగ్రేస్ పార్టీ రాష్ట్రనాయకులు,స్నేహాయూత్ వ్యవస్థాపకులు, జనజీవనం పక్షపత్రిక వ్యవస్థాపకులు,నిర్వాహకులు నూకల నరేష్‌రెడ్డికి మండల అభిమానులు,రాజకీయ,ఇతర ప్రముఖులు ఆయన స్వంత ఎస్టేట్ ఎరువాకలో కన్నీటి వీడ్కోలు పలికారు.కాగ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా.మురళిధర్ నరేష్‌రెడ్డి మృతదేహం వద్ద నివాళ్ళర్పించి,ఆయన స్వగ్రామం పురుషోత్తాయగూడెం మాజీ సర్పంచ్ నూకల అభినయ్‌రెడ్డిని ఓదార్చి అంత్య క్రియల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది మిట్టకోల సత్యనారాయణ,దంతాలపల్లి మండల నాయకులు సేను రాజేష్,మర్త శ్రీనివాస్,రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కోదండరామ్ సన్మానసభను విజయవంతం చేయాలి

నర్సంపేట, అక్టోబర్ 5, ప్రభాతవార్త



నేటి ఎమ్మెల్సీ కోదండరామ్ సన్మాన సభను విజయవంతం చేయాలని ద్యమకారులు నియోజకవర్గ నాయకులు దార్ల రమాదేవి అన్నారు. శనివారం పట్టణంలోని సిటిజన్ క్లబ్‌లో ఎమ్మెల్సీ కోదండరామ్ సన్మాన కార్యక్రమం ఉన్నందున తెలంగాణ ఉద్యమకారులు, నాయకులు అందరు హాజరు కావాలని సన్మాన కార్యక్రమం అనంతరం తెలంగాణ ఉద్యమకారుల ఆధ్వర్యంలో కోదండరామ్ సార్‌కు తెలంగాణ ఉద్యమకారుల గురించి మెమోరాండం అందించడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ఉద్యమకారులకు 250 చదరపు గజాల ఇంటి స్థలం, ఐదు లక్షల రూపాయల డబుల్‌బెడ్‌రూమ్ ఇల్లు నెలకు 25వేల పెన్షన్ సౌకర్యం కల్పించుటకు తమ వంతు సహాయంగా ఉద్యమకారులకు న్యాయం చేయాలని కోరటం జరుగుతుందని ఉద్యమాభివందనాలతో మీ సమాచార ఉద్యమకారులు నియోజకవర్గ నాయకులు దార్ల రమాదేవి, భైరి తిరుపతిరెడ్డి, మచ్చిక నర్సయ్య, రామసహాయం, ఉపేందర్‌రెడ్డి, పుట్టపాక కుమారస్వామి, బోల్ల స్వామి, వల్లెపు శ్రీనివాస్, మంచోజు కళ్యాణరాముడు, దోనాల రవి, జాగూర్, నాగరాజుసింగ్, మేడిద శ్రీనివాస్, దొంగల సురేష్, వేల్పుల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య మహాసభలో నల్లబెల్లి మండలానికి పెద్దపీట

నల్లబెల్లి, అక్టోబర్ 5, ప్రభాతవార్త



వరంగల్ జిల్లా ఆర్యవైశ మహాసభ కార్యవర్గంలో నల్లబెల్లి మండలానికి పెద్ద పీట వేసినట్లు ఆ సంఘం మండల అధ్యక్షుడు నీల వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు వరంగల్ నగరంలో జరుగబోయే ఆర్యవైశ్య మహాసభ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవంలో మండలంలోని రుద్రగూడెం గ్రామానికి చెందిన గందె శ్రీనివాస్‌గుప్తను జిల్లా కోశాధికారిగా, మండల కేంద్రానికి చెందిన నీల శ్రీధర్‌రావును జిల్లా లీగల్ సెల్ కన్వీనర్‌గా, కార్యదర్శిగా గంగిశెట్టి జీవన్‌రావును, జిల్లా కార్యవర్గ సభ్యులుగా పురం భద్రీనాథ్, గంగిశెట్టి శ్రీనివాస్, దేవా సుధీర్‌బాబు, నీల శ్రీనివాస్, జిల్లా మహిళా ఉపాధ్యక్షులుగా నల్లబెల్లి మండల మాజీ వైస్ ఎంపిపి గందె శ్రీలతగుప్తకు అవకాశం కల్పించినట్లు ఆయన పేర్కొన్నారు. మహాసభ జిల్లా కమిటీలో నల్లబెల్లి మండలానికి పెద్దపీట వేసినందుకు గాను దీనికి సహకరించిన మండల, జిల్లా, రాష్ట్ర మహాసభ కమిటీకి నల్లబెల్లి మండల ఆర్యవైశ్య సంఘం తరుపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు నీల వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఆర్యవైశ్య సంఘ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రమాణ స్వీకరోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది

నల్లబెల్లి, అక్టోబర్ 5, ప్రభాతవార్త

మండలంలోని నారక్కపేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సోషల్‌మీడియా ఇంచార్జి పెరుగు కృష్ణమూర్తి తల్లి కొమురమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందడంతో ఆ కుటుంబాన్ని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి శనివారం పరామర్శించడంతో పాటు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బానోతు సారంగపాణి, పిఎసిఎస్ చైర్మన్ చెట్టుపెల్లి మురళీధర్‌రావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

## రూ.10వేల విలువైన మైక్‌సెట్ భహుకరణ

నెల్లికుదురు,అక్టోబర్ 5, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు తొర్రూరు పట్టణ కేంద్రానికి చెందిన మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు సిరికొండ విక్రమ్‌కుమార్ ఆధ్వర్యంలో రూ.10వేల విలువైన వైర్లెస్ మైక్‌సెట్‌ను శనివారం కళాశాల ప్రిన్సిపాల్‌తోపాటు అధ్యాపకబృందంనకు భహుకరణగా అందచేశారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ...విద్యార్థులకు,కళాశాలకు ప్రస్తుతం ఉండాల్సిన మౌళిక వసతుల్లో మైక్‌సెట్ ఒక్కటన్నారు.కళాశాల పిల్లల అవసరాన్ని గుర్తించి మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ తరుపున అందచేయడం పట్ల కళాశాల పక్షాన వ్యవస్థాపక అధ్యక్షులు సిరికొండ విక్రమ్‌కుమార్‌ను అభినందిస్తున్నట్లు తెలిపారు.బడుగు,బలహీన వర్గాల పిల్లలు ప్రభుత్వ కళాశాలలో విద్యనభ్యసిస్తున్నందున దాతలు ముందుకొచ్చి కళాశాల అభివృద్ధికి సహకరించాలని కోరుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ సభ్యులు కవిత,వయ్యావుల ప్రవీణ్ యాదవ్,రమేష్,అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కళాశాలలో బతుకమ్మ సంబురాలు : ఎన్ఎస్ఎస్

నెల్లికుదురు,అక్టోబర్ 5, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం కళాశాల ఎన్ఎస్ఎస్ కార్యక్రమ అధికారి మర్సకట్ల అనీల్ కుమార్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహించారు.కళాశాల విద్యార్థినీలు తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలను కళాశాలలో ఆడుతూ,పాడుతూ ఘనంగా నిర్వహించడం పలువుర్నీ ఆకట్టుకుంది.అనంతరం బతుకమ్మ పండుగ విశిష్టతను ఎన్ఎస్ఎస్ అధికారి మర్సకట్ల అనీల్‌కుమార్ విద్యార్థినీలకు వివరించారు.బతుకమ్మ ఆటపాటలతో కళాశాలలో సందడి నెలకొంది.ఈ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డి, అధ్యాపకులు శ్రీనివాస్, ప్రకాష్‌బాబు, కవిరాజ్, రఘురాం, నాగేశ్వర్‌రావు, వెంకటేశ్వర్లు, రామ్మూర్తి, సుధాకర్, శ్రీనివాస్,బాబు,మహేందర్,యాకన్న,సతీష్,సుభాష్,అధ్యాపకేతర బృందం ప్రదీప్,గౌరీ శంకర్,లక్ష్మన్,మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వెంకటస్వామి జయంతి వేడుక

ఇనుగుర్తి,అక్టోబర్ 5, ప్రభాతవార్త



కాంగ్రేస్‌పార్టీ దివంగత నేత,మాజీ కేంద్రమంత్రి,తెలంగాణ ఉద్యమ నాయకులు గుడిసెల వెంకటస్వామి జయంతి వేడుకను మాలమహానాడు ఆధ్వర్యంలో మండల కేంద్రంలో చిన్న భస్టాండ్ ఆవరణలో శనివారం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దార్ల రామ్మూర్తి,బేతుమల్ల చంద్రయ్య,పప్పుల వెంకన్న,నాగల్లి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఆర్అండ్బి సార్లూ...ఈ గుంతను పూడ్పించండి

## నడిరోడ్డుపై ప్రమాదకరంగా ఏర్పడిన గుంత

గూడూరు, అక్టోబర్ 5, ప్రభాతవార్త

గూడూరు-నెక్కొండ ప్రధాన రహదారిపై మార్గమధ్యంలో నడి రోడ్డుపై ఏర్పడిన గుంత వాహనదారులకు ప్రమాదకరంగా మారింది. రోజురోజుకు వెడల్పవుతున్న ఈ గుంత వల్ల ప్రాణాపాయం పొంచి ఉందని ఆ మార్గంలో ప్రయాణించే వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నెక్కొండకు వెళ్లే ప్రధాన రహదారిపై పట్టణ శివారులోని మహేశ్వర గార్డెన్స్ సమీపంలో ఈ గుంత ఏర్పడి ఉంది. గత కొన్ని రోజుల క్రితం కొద్దిగా ఏర్పడిన ఈ గుంత క్రమంగా పెద్దదవుతూ వస్తున్నది. ఇప్పటి వరకు కూడా ఆర్అండ్బి అధికారులు దీనిపై దృష్టి సారించి గుంతను పూడ్పించే చర్యలు చేపట్టకపోవడంపై వాహనదారులు నిరసన వ్యక్తం చేస్తున్నారు. గత సంవత్సరం భారీ వర్షాలు కురిసిన సమయంలో ఈ ఫంక్షన్ హాల్ వద్దనే రోడ్డు కొట్టుకుపోగా అప్పట్లో తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు. అయితే దానికి సమీపంలోనే ప్యాచ్ వర్క్ చేసిన చోట రోడ్డుపై ఈ గుంత ఏర్పడింది.



ఇది ఆ మార్గంలో వెళ్లే వాహనదారులకు ప్రమాదం కలిగించే విధంగా ఉండడంతో దానిని వెంటనే ఆర్అండ్బి అధికారులు పూడ్పించి రోడ్డును సరిచేయాలని ప్రజలు కోరుతున్నారు.

# తిమ్మాపురం గ్రామాన్ని సందర్శించిన ఆర్డీఓ

గూడూరు, అక్టోబర్ 5, ప్రభాతవార్త



మండలంలోని మారుమూల అటవీప్రాంతంలో ఉన్న దొరవారితిమ్మాపురం ఆదివాసీ గ్రామాన్ని మహబూబాబాద్ ఆర్డీఓ అలివేలు శనివారం సందర్శించారు. ఈ గ్రామానికి చెందిన ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోవడానికి అక్కడ పోలింగ్ బూత్ ఏర్పాటు విషయంలో వనరులను పరిశీలించేందుకు ఆర్డీఓ గ్రామాన్ని సందర్శించినట్లు తెలిసింది. ఈ సందర్భంగా గ్రామస్తులతో మాట్లాడిన ఆర్డీఓ పోలింగ్ బూత్ ఏర్పాటు కొరకు గ్రామంలోని పాఠశాల భవనాన్ని, అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. గ్రామానికి వెళ్లేందుకు కార్లాయి నుండి కొంత దూరం రహదారి సరిగా లేకపోవడంతో ఆర్డీఓతో పాటు అధికారులు ట్రాక్టర్లో వెళ్లారు. గ్రామంలో 69 మంది ఓటు హక్కు కలిగి ఉండగా వీరంతా ఎన్నికల సమయంలో 12 కిలోమీటర్ల దూరంలోని మట్టెవాడ గ్రామానికి వెళ్లి తమ ఓటు హక్కు వినియోగించుకుంటారు. అయితే వీరికి ఈ ఇబ్బందులను తొలిగించే క్రమంలో ఈసారి పంచాయతి ఎన్నికలలో పోలింగ్ కొరకు గ్రామంలోనే పోలింగ్ కేంద్రం ఏర్పాటు దిశగా పరిశీలించేందుకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆర్డీఓ శనివారం తిమ్మాపురం గ్రామాన్ని సందర్శించినట్లు తెలిసింది. ఆర్డీఓ వెంట తహసిల్దార్ స్వేత, ఆర్ఐ మల్లయ్య ఉన్నారు.

## గంగారంలో అటవీసిబ్బంది ర్యాలీ

గంగారం, అక్టోబర్ 5, ప్రభాతవార్త




వన్యప్రాణుల వారోత్సవాల సందర్భంగా గంగారం మండల కేంద్రంలో అటవీశాఖ అధికారులు, సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. వన్యప్రాణులను సంరక్షించాలని నినదిస్తూ మండల కేంద్రంలోని అటవీ కార్యాలయం నుండి ప్రధాన కూడలి వరకు ఈ ర్యాలీ కొనసాగించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఆర్వో శ్రీనివాసన్, డిఆర్ఓ కర్ణానాయక్, సతీష్, ఎఎఫ్ఎస్ఓలు బాల వెంకన్న, లక్ష్మణ్, ఎఫ్బిఓలు విష్ణు, భాస్కర్, పూల్సింగ్, రమేష్, వెంకన్న, జ్యోతి, సాగర్, జ్ఞానేశ్వర్, కృష్ణమూర్తి, స్ట్రైకింగ్ఫోర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా వెంకటస్వామి జయంతి వేడుకలు

భువనగిరి ప్రభాతవార్త:

మాజీ కేంద్ర మంత్రి, పార్లమెంట్ సభ్యులు గడ్డం వెంకట స్వామి 95వ జయంతి సందర్భంగా జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన జయంతి కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్ వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ పి.బెన్ షాలోమ్, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి జైపాల్ రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ శ్యామ్ సుందర్, జిల్లా పంచాయతీ అధికారి సునంద, కలెక్టరేట్ ఏఓ జగన్ మోహన్ ప్రసాద్, అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి పరామర్శ

కేసముద్రం, అక్టోబర్ 5, ప్రభాతవార్త



మండలంలోని విలేజి కేసముద్రంకు చెందిన వేంశెట్టి సత్యనారాయణ ఇటీవల మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను సమ్మిగౌడ్ ఫౌండేషన్ అధినేత చిలువేరు సమ్మయ్యగౌడ్ శనివారం పరామర్శించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుతుప మణిరమేష్, కీర్తి సుధాకర్, ఫౌండేషన్ సభ్యులు ఎర్రంశెట్టి అశోక్, శ్రీను, కళాధర్, ప్రశాంత్ పాల్గొన్నారు.

## ఘనంగా గడ్డం వెంకట స్వామి జయంతి వేడుకలు

భువనగిరి రూరల్ ప్రభాతవార్త:

స్థానిక భువనగిరి పురపాలక సంఘం కార్యాలయంలో శనివారం మాజీ పార్లమెంట్ సభ్యులు గడ్డం వెంకటస్వామి జయంతి సంద^ర్భంగా ఆయన చిత్రపటానికి ఎ వేసి ఘనంగా నివా ళులు అ ర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్, కమిషనర్ రామానుజుల రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ ఏర్పాటు కోసం కీలకపాత్ర వహించారని, అంతే కాకుండా ఇండ్లు లేని నిరుపేదల పక్షాన పోరాడి వారందరికీ ప్రభుత్వం నుండి ఇండ్లు కట్టించి ఇచ్చారని, వారి సొంత ఇల్లును సైతం పార్టీ ఆఫీసుకు ఇచ్చిన యోధుడని, వారి యొక్క ఆశయాలకు అనుగుణంగా ఆయనను ఆదర్శంగా తీసుకొని మనమందరం కలిసికట్టుగా పని చేద్దామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




## ఎమ్మెల్యే పేరు పచ్చబొట్టు వేయించుకున్న అభిమాని

కేసముద్రం, అక్టోబర్ 5, ప్రభాతవార్త



మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్పై ఉన్న వీరాబి . మానంతో ఒకరు ఎమ్మెల్యే పేరును తన చేతిపై పచ్చబొట్టు పొడి పించుకున్న సంఘటన మండలంలోని కాట్రపల్లి గ్రామంలో జరిగింది. గ్రామానికి చెందిన పుట్ట ప్రభాకర్ అనే వ్యక్తి ఈ విధంగా ఎమ్మెల్యేపై తన అభిమానాన్ని చాటుకున్నాడు. నిండు గర్భిణిగా ఉన్న తన కూతురు ఒక రోజు పురుటి నొప్పులతో బాధపుడుతున్న సమయంలో డాక్టర్లు ఎవరు అందుబాటులో లేని పరిస్థితిలో మురళి నాయక్కు ఫోన్ చేయగానే వెంటనే స్పందించారని, హుటాహుటిన తమ వద్దకు వచ్చి తన కూతురుకు సుఖ ప్రసవం జరిగేంతవరకు దగ్గరుండి మరీ సేవలందించారని, తన కూతురు పండంటి మగబిడ్డకు జన్మనిచ్చిందని చెపుతున్న ప్రభాకర్ అందుకే ఎమ్మెల్యే మురళీనాయక్ అంటే తనకు అంత అభిమానమని తెలిపాడు. ఆయన అందించిన సాయం ఎప్పటికే గుర్తుంచుకునేలా ఉండేందుకే తన చేతిపై ఎమ్మెల్యే పేరును పచ్చబొట్టు వేయించుకున్నానని చెపుతాడు.

## అన్నపూర్ణాదేవిగా అమ్మవారు

గూడూరు, అక్టోబర్ 5, ప్రభాతవార్త



దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం మూడవ రోజు అమ్మవారు అన్నపూర్ణాదేవి రూపంలో భక్తుల పూజలందుకుంది. స్థానిక శివాలయంతో పాటు మండలంలోని అయోధ్యాపురం, పొనుగోడు, తీగలవేణి, పట్టణంలోని ప్రధాన రహదారిపై, బాబా మందిరంలో ఏర్పాటు చేసి ఉత్సవాలు నిర్వహిస్తున్న దుర్గామాత విగ్రహాలను అన్నపూర్ణాదేవిగా అలంకరించి ప్రత్యేక పూజలు చేసారు. భక్తులు పసుపుకుంకుమలతో అమ్మవారిని పూజించారు.

## విద్యార్థుల భవిష్యత్ తరాలకు క్రీడలు ఎంతో ప్రాముఖ్యం

**-ఆంధ్రప్రదేశ్ హోం మంత్రి వంగపూడి అనిత**

**-ద్వితీయ స్థానం పొంది పథకాన్ని అందుకుంటున్న భువనగిరి టీం కెప్టెన్ సుష్మా స్వరాజ్**

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

విద్యార్థులకు క్రీడలు ఎంతో ప్రాముఖ్యం అని ఆంధ్రప్రదేశ్ హోం శాఖ మంత్రి వలగపూడి అనిత అన్నారు. శనివారం సిబిఎస్ఈ క్లస్టర్ 7 రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన కబడ్డీ పోటీల్లో భువనగిరి పట్టణానికి సంబంధించిన న్యూడైమెన్షన్ పాఠశాల విద్యార్థులు ఘన విజయం సాధించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తూని(పాయకరావుపేట) శ్రీ ప్రకాష్ విద్యానికేతన్ పాఠశాలలో జరిగిన కబడ్డీ పోటీల్లో భువనగిరి న్యూ డైమెన్షన్ పాఠశాల అండర్ – 14 విద్యార్థులు ద్వితీయ స్థానాన్ని దక్కించుకున్నారు. టీం కెప్టెన్ జనగాం సుష్మా స్వరాజ్ రాష్ట్ర హోంశాఖ మంత్రి వలుగపూడి అనిత చేతుల మీదుగా కప్, పథకాలను అందుకున్నారు. రాష్ట్ర స్థాయిలో కబడ్డీ ద్వితీయ స్థాయిలో గెలుపొందడం పట్ల విద్యార్థులను సువాలి ఎస్టేట్ చైర్మెన్ పులిమామిడి సుభాష్ రెడ్డి, డైరెక్టర్ పులిమామిడి సుచిత్రా సుభాష్ రెడ్డి, ప్రిన్సిపాల్ స్వేతా రెడ్డి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.

# ఎల్ఆర్ఎస్ సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలి

### ప్రతీ సర్వేనంబర్‌ను క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాలి
### ఎల్ఆర్ఎస్ హెల్ప్‌డెస్క్‌ల ఏర్పాటు
### జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
భూముల లే అవుట్ క్రమబద్దీకరణకు సంబంధించి దాఖలైన ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్‌తో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా మునిసిపాలిటీకి సంబంధించిన ఎల్ఆర్ఎస్ సర్వే ప్రక్రియ వేగవంతంకోసం చేపట్టాల్సిన చర్యలపై సంబంధిత రెవెన్యూ, నీటిపారుదల, మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా దరఖాస్తులను సమగ్రంగా పరిశీలించుకొని దరఖాస్తుల వివరాలను ఆన్‌లైన్‌లో సక్రమంగా నమోదు చేయాలన్నారు. వచ్చిన దరఖాస్తులను పరిష్కరించే ముందు అవి ప్రైవేటు స్థలమేనా లేక ప్రభుత్వ స్థలమా నిర్ధారించుకోవాలన్నారు. క్షేత్రస్థాయి పరిశీలనకు వెళ్లడానికి ముందే దరఖాస్తు దారులకు సమాచారం అందిస్తే వారు ప్లాట్‌స్థలంలో అందుబాటులో ఉంటారన్నారు. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ఎల్ఆర్ఎస్ ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. కలెక్టరేట్‌లో ఆర్డీవో కార్యాలయంలో ఎల్ఆర్ఎస్ హెల్ప్‌డెస్క్‌ను ఏర్పాటు చేయాలన్నారు. జనగామ మున్సిపాలిటీకి సంబంధించి 12,552 అప్లికేషన్‌లు వచ్చాయని, ఇందులో 144అప్లికేషన్‌లకు చెందిన సర్వే పూర్తయ్యిందని, మొత్తం ఎల్ఆర్ఎస్ ప్రక్రియ డిసెంబరులోగా పూర్తి కావాలని సూచించారు. ఏ సర్వే నంబర్‌కు ఎక్కువ అప్లికేన్‌లు ఉంటాయో అక్కడికి మున్సిపల్, ఇరిగేషన్, రెవెన్యూ బృందం అధికారులు క్షేత్రస్థాయిలో సందర్శించి పరిశీలించాలన్నారు. అలాగే ఎల్ఆర్ఎస్‌కు వచ్చిన సర్వే నంబర్లన్నీ క్రమపద్ధతిలో ట్రాకింగ్ షీట్ ఒకటిపెట్టుకొని ఎంతమంది దరఖాస్తుదారులు స్పందించారు. బృందం సందర్శన ఎప్పుడు అయ్యింది, పేమెంట్ అయ్యిందా లేదా తదితర వివరాలు అన్నీ ఎప్పటికప్పుడు ఆ ట్రాకింగ్ షీట్‌లో నమోదు చేసుకుంటేనే ప్రతీరోజు ఎల్ఆర్ఎస్ ప్రక్రియ పర్యవేక్షణ పక్కాగా జరిగి ఎల్ఆర్ఎస్ పూర్తి కావడానికి దోహద పడుతుందన్నారు. ఈ సమీక్ష సమావేశంలో జనగామ ఆర్డీవో కొమురయ్య, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, మున్సిపల్, నీటిపారుదల, పంచాయతీశాఖకు సంబంధించిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు

### తహశీల్దార్ లక్ష్మి రాజయ్య

**ములుగు జిల్లా క్రైం, (వెంకటాపురం)ప్రభాతవార్త:**
ఏజెన్సీలో రోజు రోజుకి ప్రభుత్వ భూములు ఆక్రమాలకు గురవుతున్నాయి. గత కొంతకాలంగా వెంకటాపురం మండల కేంద్రంలో ఖాళీ స్థలం కనిపిస్తే అక్రమార్కులు కబ్జా చేస్తున్నారు. ఎల్‌టిఆర్ చట్టం అమల్లో ఉన్న ఈ ప్రాంతంలో ఎటువంటి భూ బదలాయింపులు, ఆక్రమణలు చెల్ల నేరవు. కానీ కొంతమంది అక్రమార్కులు ఎల్‌టిఆర్ చట్టాన్ని కూడా లెక్కచేయకుండా యదేచ్ఛగా కబ్జా చేస్తున్నారు. ఇదే క్రమంలో ములుగు జిల్లా నూగూరు వెంకటాపురం మండలంలోని బీసీ మరిగూడెం పంచాయతీలో ఉన్న సర్వే నెంబర్ నాలుగులోని ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని కొంతమంది గుడిసెలు వేశారు. విషయం తెలుసుకున్న వెంకటాపురం మండల తహశీల్దారన లక్ష్మీ రాజయ్య స్పందించి శనివారం తమ సిబ్బందిని పంపించారు. జెసిబి సహాయంతో అక్కడ వేసిన గుడిసెలను తొలగించారు. ఇది ప్రభుత్వ స్థలమని, ఆక్రమించిన వారు శిక్షార్హులు అవుతారని తెలిపారు. రెవెన్యూ అధికారులు ప్రభుత్వ భూమి అని బోర్డు ఏర్పాటు చేశారు. ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాలను ఆక్రమిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని తహశీల్దార్ లక్ష్మీ రాజయ్య ఆక్రమణ దారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్‌ఫెక్టర్ మల్లయ్య, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.





# ఎకో సెన్సిటివ్ జోన్ పరిధిని గుర్తించండి

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

**ములుగు జిల్లా ప్రభాతవార్త :**
ఏటూరునాగారం ఏకో సెన్సిటివ్ జోన్ పరిధికి సంబంధించిన నివేదికలు ఈ నెల 10వ తారీఖు లోపు సమర్పించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్,డి.ఎఫ్.ఓ రాహుల్ కిషన్ జాదవ్‌తో కలసి ఏటూరునాగారంకు సంబంధించి ఎకో సెన్సిటివ్ జోన్ పరిధి నిర్ధారించడానికి సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వన్యప్రాణి విభాగం ఏటూరునాగారంకు సంబంధించి ఎకో సెన్సిటివ్ జోన్ పరిధి నిర్ధారించడానికి సంబంధిత శాఖల అధికారులు ఈ నెల 10వ తారీఖు వరకు పూర్తి వివరాలతో కూడిన నివేదిక సమర్పించవలసిందిగా దిశ నిర్దేశం చేశారు. అనంతరం ఏకో సెన్సిటివ్ జోన్‌కు సంబంధించిన నోటిఫికేషన్ తయారుచేసి ప్రభుత్వానికి పంపడం జరుగుతుందని తెలిపారు. ప్రకృతి సంపదను పరిరక్షిస్తూ, పర్యాటకులను ఆకర్షించేందుకు ఎకో టూరిజం ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకుందని, పర్యావరణ హితం, సంరక్షణలో భాగంగా ఎకో టూరిజం పర్యాటక ప్రాంతంలో కొత్త ఆశలను నింపుతోందని, పర్యాటకులకు సహజమైన అరణ్యాలు, పచ్చని చెట్ల వృక్షాలు, జలపాతాలు, కొండలు వంటి ప్రదేశాలు ముఖ్య ఆకర్షణగా నిలుస్తున్నాయని అన్నారు. ఎకో టూరిజం పర్యాటకులను ప్రకృతిని దగ్గర చూస్తూ, పర్యావరణాన్ని రక్షించే దిశగా కొత్త మార్గాలను ప్రసరించడమే లక్ష్యంగా పనిచేస్తోందని, పర్యాటకులు ఈ ప్రాంతాలలో ప్రకృతి అందాలను అస్వాదించేందుకు అవగాహనతో కూడిన పర్యటనలు చేయడం వల్ల సాంప్రదాయ జీవన విధానాలను కూడా గౌరవించవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో ఎఫ్‌డిఓ వజ్రారెడ్డి, ఆర్అండ్‌బి ఈఈ వెంకటేష్, ఇరిగేషన్ ఈఈ నారాయణ, జగదీష్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేష్‌కుమార్, అసిస్టెంట్ డైరెక్టర్ మైన్స్ జయరాజు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# డిజిటల్ కార్డు సర్వేను పరిశీలించిన కలెక్టర్




**దుగ్గొండి, అక్టోబర్ 5, ప్రభాతవార్త**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఫ్యామిలి డిజిటల్ కార్డు సర్వేను జిల్లా కలెక్టర్ సత్యశారదా శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండలంలోని మధిరె, మందపల్లి గ్రామంలో డిజిటల్ కార్డు సర్వే బృందంను ఎలా వివరాలు సేకరిస్తున్నారు. అడిగి తెలుసుకున్నారు. బృందం ప్రతి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యుల వివరాలను సేకరించాలన్నారు. డిజిటల్ సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఈ సర్వేలో ఎంపిడివో డాక్టర్ అరుందతి, ఎంఆర్వో రవిచంద్రారెడ్డి, డీటీ ఉమారాణి, ఆర్ఐ రాంబాబు, ఎంపివో శ్రీధర్‌గౌడ్, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్‌కుమార్, స్రవంతి, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

